తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :362 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 19 గురువారం జూన్ 2025 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

## తెలంగాణలో అప్పటి వరకు వానలే..
# హెచ్చరించిన ఐఎండీ

తెలంగాణలో ఈ నెల 22 వరకు వర్షాలు కొనసాగుతాయని వాతావరణశాఖ తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని వివరించింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్క వర్షాలు పడేందుకు అవకాశం ఉందని పేర్కొంది.గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామా బాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వానలు పడుతాయని చెప్పింది. శుక్ర, శనివారాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు న్నాయని వివరించింది. ఆదివారం భూపాలపల్లి, ములుగు,

కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూ బాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగా రెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కా జ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలు న్నాయని వివరించింది.



## గోదావరి వృథా జలాలను
# వాడుకోవాల్సిందే

ఆనాడు కెసిఆర్ అభిప్రాయం కూడా ఇదే

బనకచర్లకు తరలించలన్న ప్రతిపాదన సమ్మతం కాదు

బిసి రిజర్వేషన్ల కోసం 17న రైల్‌రోకో

ఎమ్మెల్సీ కవిత వెల్లడి

హైదరాబాద్,జూన్18 (తెలుగు వెలుగు):

తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన ఆమె, ముఖ్యమంత్రి చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను వెంటనే ఆపి, సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.

మిగతా 2 లో



నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం

పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాం

## బనకచర్లపై కేంద్రానికి
# ఫిర్యాదు

మిగతా 2 లో





రైతుల పక్షాన మరో పోరాటానికి బీఆర్‌ఎస్ సిద్ధం.. సాగునీటి ప్రాజెక్టుల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యంపై పోరుకు రెడీ..



మిగతా 2 లో

## జి7 సదస్సులో ప్రధాని మోడీ
# స్పష్టీకరణ

న్యూఢిల్లీ,జూన్ 18(తెలుగు వెలుగు):

ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని బహిరంగంగా సమర్ధించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు.



మిగతా 2 లో

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

– జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్ – డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి – తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం





2 లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమవుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు. అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. 'మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం'అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,జూన్ 18(తెలుగు వెలుగు):** ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్‌ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళు తున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు. దీనిని తెలంగాణ రైజింగ్ అని పిలుస్తామని... 2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయాలనుకుంటున్నట్లు చెప్పారు. 1 కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనుకుంటున్నట్లు తెలిపారు. గూగుల్ ఆఫీస్ పక్కన రెండున్నర ఎకరాల్లో స్వయం సహాయక సంఘాల మహిళల కోసం స్టాల్స్ ఏర్పాటు చేశామని.. రైతులను సంపన్నులుగా తయారు చేయడంతో పాటు సంతోషంగా ఉంచాలను కుంటున్నామని తెలిపారు. యువతలో నైపుణ్యాలు పెంచడంతో పాటు వారికి ఉపాధి కల్పించాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అందుకు గూగుల్ మద్దతు కావాలని.. తెలంగాణ రైజింగ్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా కావాలని కోరుకుంటున్నామన్నారు. గూగుల్, హైదరాబాద్ పాత స్నేహితులన్నారు. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గూగుల్ తన మొదటి కార్యాలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. దాదాపు 7,000 మంది గూగుల్ ఉద్యోగులు నేడు హైదరాబాద్‌ను తమ ఇల్లుగా భావిస్తున్నా రన్నారు. విద్య, భద్రత, మ్యాప్‌లు, ట్రాఫిక్, స్టార్టప్‌లు, ఆరోగ్యం ఇలా అనేక రంగాలలో గూగుల్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. గూగుల్ ఒక వినూత్న సంస్థ, తమది ఒక వినూత్న ప్రభుత్వమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాన్స్‌జెండర్‌లను నియమించినట్లు చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వాలు ట్రాన్సజెండర్స్‌ని నిర్లక్ష్యం చేశాయన్నారు. జీహెచ్‌ఎంసీ కూడా వివిధ పనుల కోసం ట్రాన్స్‌జెండర్ లను నియమించు కుంటోం దన్నారు. నాణ్యమైన విద్య తమ లక్ష్యమని.. ఇందుకోసం యంగ్ ఇండియా నైపుణ్య విశ్వవిద్యాలయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను తీసుకువస్తున్నామని తెలిపారు. తెలంగాణలో ప్రతీ సంవత్సరం 1.10 లక్షల ఇంజనీర్స్ కాలేజ్‌ల నుంచి వస్తున్నారని... చాలా మంది విద్యార్థులకు నైపుణ్యం ఉండడం లేదన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపు కోసం ఆనంద్ మహీంద్రా నేతృత్వంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందరికీ ఆరోగ్యం తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇవే తన ప్రధాన ఆవిష్కరణలన్నారు. 'గూగుల్ లాగానే, నా ప్రభుత్వంలో భాగస్వాములైన మహిళలు, యువత, రైతులు, పేదలు, మధ్యతరగతి, సీనియర్ సిటిజన్లు, పిల్లలకు ఉన్నతమైన జీవన ప్రమాణాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మనం కలిసి గొప్ప ప్రమాణాలను సృష్టిద్దాం. హైదరాబాద్‌లో మీ కొత్త సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు మరోసారి అభినందిస్తున్నాను. మేం గర్వపడేలా మీరు పనిచేస్తారని విశ్వసిస్తున్నాను' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత గూగుల్ మొదలుపెట్టిన రెండో సెంటర్ ఇది. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే ఇది ఐదవది కావడం గమనార్హం. గతేడాది ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, హైదరాబాద్‌లో ఈ సెంటర్ ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రతా వ్యవస్థలు, ఆన్‌లైన్ సేఫ్టీ టూల్స్‌ను అభివృద్ధి చేయడంలో ఇది కీలకంగా పనిచేయనుంది. ప్రపంచ నిపుణులు, పరిశోధకులు ఇందులో భాగమవుతారు. ఈ కేంద్రం ద్వారా వేలాది ఉద్యోగ అవకాశాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్ర యువతకు లభించే అవకాశముంది. ఐటీ రంగంలో తెలంగాణ మరింత ముందుకు దూసుకుపోతుందన్నది ఈ అభివృద్ధి సంకేతం.

# గోదావరి వృధా జలాలను వాడుకోవాల్సిందే

మొదటి పేజీ తరువాయి

'బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు నష్టం జరగదని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు చెబుతుండగా, గోదావరి జలాలను తరలించే ందుకు కేసీఆర్ అప్పుడు ఒప్పుకున్నారని చెబుతున్నారు. ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. కేసీఆర్ గోదావరి నీళ్లు సముద్రంలో వృథాగా పోకుండా వాడుకలోకి తేవాలని మాత్రమే అన్నాడు. కానీ, నదుల అనుసంధానం అంశానికి ఎప్పుడూ ఓకే చెప్పలేదు అని ఆమె వివరణ ఇచ్చారు. ఏపీ కోసం చంద్రబాబు పోరాటం చేస్తున్నారని చెబుతున్నారు. అలా అయితే మన సీఎం రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారు? చంద్రబాబుతో రేవంత్‌కు ఉన్న లాలూచీ ఏమిటి? అని ప్రశ్నించారు. నల్లమల టైగర్ అంటూ కాదు, పని చేసి చూపించండి 'రేవంత్ రెడ్డి నల్లమల టైగర్ అంటూ చెప్పుకుంటున్నారు. అది నిజమే అయితే బొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలి. లేదంటే, మీరు కేవలం పేపర్ పులి అని ప్రజలకు తేటతెల్లం అవుతుంది,' అంటూ సెటైర్లు వేశారు. 'ఢిల్లీకి హాఫ్ సెంచరీ కొడుతున్నారు కానీ బీసీల కోసం అడగడంలేదు. బీసీ బిల్లు గురించి మోదీని అడగాలి,' అని స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయం హక్కులు లభించేలా కేంద్రం వెంటనే బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ, జులై 17న రైలు రోకో నిర్వహిస్తామని ప్రకటించారు. ఢిల్లీకి వెళుతున్న సీఎం.. బీసీ బిల్లు పట్టుకుని తిరిగి హైదరాబాద్‌కు రావాలి అంటూ హెచ్చరించారు.

మొదటి పేజీ తరువాయి

# బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

**హైదరాబాద్,జూన్18(తెలుగు వెలుగు):** బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి- బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్‌ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘి స్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రిబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

# రైతుల పక్షాన మరో పోరాటానికి బీఆర్‌ఎస్ సిద్ధం..

## సాగునీటి ప్రాజెక్టుల పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యంపై పోరుకు రెడీ..

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులపై కాంగ్రెస్ చూపిస్తున్న ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంపై తెలంగాణ రైతాంగం తరపున పోరాటానికి బీఆర్‌ఎస్ పార్టీ రెడీ అయింది. సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంపై చర్చించేందుకు బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సారథ్యంలో త్వరలోనే కీలక సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నది. బీఆర్‌ఎస్ ముఖ్య నాయకులు హాజరయ్యే ఈ ఉన్నతస్థాయి సమావేశంలో సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అలసత్వం, రైతు వ్యతిరేక వైఖరిపై ప్రధానంగా చర్చిస్తారు.రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మౌనం వహించడంపైన చర్చించనున్నారు. బీఆర్‌ఎస్ హయాంలో 90 శాతం పూర్తి అయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కనబెట్టడంతో పాటు 2 పిల్లర్లు కుంగాయన్న సాకుతో మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టును ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను నాయకులకు కేసీఆర్ వివరిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో లక్షల ఎకరాల్లో రైతులకు సాగునీరు అందకుండా పోతున్నది. రాజకీయ దురుద్దేశంతోనే అన్నదాతలపైన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కక్ష కట్టినట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంలో తదుపరి కార్యాచరణపై చర్చించనున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండా ప్రభుత్వం చూపుతున్న అలసత్వం వలన తెలంగాణకు తీరని నష్టం కలుగుతుందని, ఈ అంశంలో ఉద్యమ కార్యాచరణకు బీఆర్‌ఎస్ ప్రణాళికలు సిద్ధం చేయనుంది. ఏడాదిన్నర కాలంగా తెలంగాణ రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ద్రోహాన్ని ఈ కీలక సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు సమగ్రంగా చర్చించనున్నారు.

# జీ7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ

మొదటి పేజీ తరువాయి

ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

తెలుగు-వెలుగు



# సన్న బియ్యం పంపిణీ చేయలేని బీజేపీ నాయకులు విమర్శలు చేసే అర్హత లేదు

## : కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివచౌదరి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

తెలంగాణ ప్రజలు చెల్లించే పన్నుల ద్వారా వచ్చిన ఆదాయంలో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకే తిరిగి ఇవ్వడం తెలిసిందేనని, ఈ విషయాన్ని కేంద్ర మంత్రివర్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తెలుసుకోవాలని కూకట్‌పల్లి యువ కాంగ్రెస్ నాయకుడు గాదె శివచౌదరి సూచించారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించడం లేదని, ఆ విషయాన్ని పార్లమెంటులో బండి సంజయ్ ప్రశ్నించాలని కోరారు. మీరు తెలంగాణలో సన్న బియ్యం పథకం కేంద్ర సహాయంతోనో లేదో ప్రశ్నించకండి. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా కూడా సన్న బియ్యం పంపిణీ జరగడం లేదు. ఇది బీజేపీకి చెందిన రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం కాదా? అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి గారి అధ్వర్యం కాంగ్రెస్ సర్కారు సన్న బియ్యం పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోంది. ఇది పేదలపై గల ప్రేమను, సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిబద్ధతను చూపించే ఉదాహరణ. బీజేపీ నాయకులు ఇలాంటి ధైర్యవంతమైన నిర్ణయాలు తీసుకోలేకపోతే, కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం అనవసరం అన్నారు మీరు మేమే పంచుతున్నాం అని చెప్పడమే కాదు.. నిజంగా పంచగల గుణం ఉండాలి. మాటలు కాదు.. చేతల్లో విశ్వాసం ఉండాలి అంటూ బీజేపీపై శివ చౌదరి విమర్శలు గుప్పించారు



# పేద రైతు కళ్ళల్లో ఆనందం

## రంగారెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి రోహిత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర రథసారథి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ రైతు అనేవారు సుఖంగా ఉంటేనే రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటుందని రంగారెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి రోహిత్ రెడ్డి అన్నారు. శ్రీ రంగాపూర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిన్నటి వరకు రంగారెడ్డి జిల్లాలో మొత్తం 1,87,435 రైతులకి 127, 88, 97,261 డబ్బులు జమ అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. నమ్మిన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఈరోజు రైతు భరోసా ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా అర్హులైన వారికి అమలు చేయడం జరుగుతుంది అని భీమిడి రోహిత్ రెడ్డి అన్నారు. దేశంలోనే ఒకేసారి రెండు లక్షలకు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేక రైతులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రుణమాఫీ జరిగిన తరువాత ఎంతో ఆనందంతో ప్రజా ప్రభుత్వాన్ని మెచ్చుకోవడం జరుగుతుందనీ తెలిపారు. దీని చూసి ఓర్వలేక పోతున్నారు టిఆర్ఎస్ నాయకులనీ విమర్శించారు. ప్రతి రైతు సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న రోజుల్లో మరింత మేలైన విధంగా పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాగుల శివరాజ్ యాదవ్ నాయకులు నర్సింలు, ప్రదీప్ హరి మరియు రైతులు పాల్గొన్నారు..



# శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు,ప్రజా ప్రభుత్వానికి వారధిగా ఉంటాం.. జగదీశ్వర్ గౌడ్





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**

హాఫీజ్ పెట్ డివిజన్ అభివృదే ద్యేయంగా హాఫీజ్ పెట్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి పూజిత గౌడ్ గారితో కలిసి పర్యటించిన వి జగదీశ్వర్ గౌడ్.. హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ బస్తీ,గేజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ,హేమ దుర్గ టవర్స్,జనప్రియ అపార్ట్మెంట్స్ మరియు డాల్ఫిన్ టవర్స్ నందు ఏఈ ప్రతాప్,హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి మేనేజర్ హరి ఇతర అధికారులు,స్థానిక కార్పొరేటర్ శ్రీమతి పూజిత గౌడ్ గారితో కలిసి బస్తీలో పర్యటించారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు,బస్తీలో నూతనంగా చేపటాల్సిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికా రులను ఆదేశించారు.. ఈ సందర్భంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందని,తన దృష్టికి వచ్చిన సమ స్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరేంద్ర గౌడ్, సుదర్శన్,సంజు సాగర్ ,ముజీబ్,కామోజీ,లాలూ పటేల్, హమీద్, కాసిం,కృష్ణ, పాషా, మల్లేష్, సంతోష్, విల్సన్,శివప్ప తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గిరిధర్ రెడ్డి.

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 18**

హైదరాబాద్ సచివాలయంలో బుధవారం కార్మిక, ఉపాధి శిక్షణ మరియు కర్మాగారా లు, ఘనులు మరియు భూగర్భ శాస్త్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గిరిధర్ రెడ్డి తో పాటు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ఉన్నారు.



# కార్మికులు,కర్షకులు, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం: సత్తి కృష్ణ చైతన్య రెడ్డి

**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి) :**

కార్మికులు, కర్షకులు పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక చట్టాలను తీసుకొస్తే వాటిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆల్ ఇండియా కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సత్తి కృష్ణ చైతన్య రెడ్డి విమర్శించారు.బుధవారం ప్రజాస్వామ్య సంరక్షణ, రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. తొలిత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు టికె విశ్వేశ్వర రెడ్డి, కృష్ణ చైతన్య రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం స్థానిక దేవీ చౌక్ నుండి మెయిన్ రోడ్, మార్కెట్ జంక్షన్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ కుల మత ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారని ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.తమ ప్రభుత్వం ఆధార్ ఆధారిత చెల్లింపు వ్యవస్థ ను ప్రవేశ పెట్టడం వల్ల లక్షలాది మంది కార్మిక కుటుంబాలకు లబ్ధి జరిగిందన్నారు. ప్రధాని రాజీవ్ గాంధీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పంచాయతీరాజ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు. కేంద్రంలో బిజెపి పాలన పట్ల ప్రజలు విసిగి చెంది ఉన్నారని రానున్న ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కృష్ణ చైతన్య రెడ్డి విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కె శ్రీనివాస రావు, బిక్కవోలు, పెదపూడి రంగంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రి వెంకట సత్య నారాయణ రెడ్డి, పడాల సాయి రెడ్డి, బిక్కవోలు మండల ఉపాధ్యక్షులు తేతలి స్వరూప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.








# మెనూ ప్రకారం భోజనం అందించాలి

## కాంప్లెక్స్ హెచ్ఎం హరిత

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

మధ్యాహ్నభోజనాన్ని విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూప్రకారం అందించాలని వారానికి మూడు కోడిగుడ్లు వడ్డించాలని కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత పేర్కొన్నారు. బుధవారం అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్నభోజన వంట సహాయకులకు ఒక రోజు శిక్షణను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మాట్లాడుతూ వంట సమయంలో తగిన పరిశుభ్రత పాటించాలని యాప్రాన్, తల క్యాప్ లను వినియోగించాలని వంట చేసేచోట పరిశుభ్రంగా ఉండేలా చూడాలని. ప్రధానోపాధ్యాయులు వంట సహాయకులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రత్యేక శిక్షణపొందిన వంట సహాయకురాలు నాగదుర్గ మాట్లాడుతూ కూరలు వండే విధానాన్ని, పోషక విలువలు కలిగిన కూరలకు తీసు కోవాల్సిన కొలతలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు కార్యదర్శి బిసత్యనారాయణ, సిఆర్పి ప్రభాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు

షాద్ నగర్ పట్టణంలోని పరిగి రోడ్లో గల శ్రీరమాసహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో 22వ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల ముగింపు రోజు బుధవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కట్టా ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దంపతులు, భక్తులు పాల్గొనగా వారిచే ఆలయ అర్చకులు రాఘవేంద్రచార్యుల బృందం సామూహిక వ్రతాలు, ప్రత్యేక పూజలు చేయించారు . అలాగే స్వామివారికి మంగళవారం మహిళలు పోసిన వడిబియ్యం ఉడకపెట్టడం జరిగింది. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కొనసాగించారు. ఈ కార్యక్రమాలలో పుర ప్రముఖులు ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు ,కాలనీవాసులు పాల్గొన్నారు..



# పాఠశాల విద్యాభివృద్ధి - సామాజిక బాధ్యత...

తెలుగు వెలుగు జూన్ 18

శంకర్ పల్లి పట్టణంలోని మోడల్ పాఠశాలలో నిర్వహించిన 100 రోజుల ప్రణాళిక (విద్యార్థుల విద్యాపరమైన అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఉద్దేశించిన ఒక ప్రత్యేక కార్యక్రమం) లో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య" ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు, శాత ప్రవీణ్ కుమార్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి మరియుపార్టీ నాయకులు, గోపాల్ రెడ్డి మధు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అదనపు తరగతి గదులు ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

## రూ.కోటి 60 లక్షలతో నిర్మించే బి టి రోడ్ కి దగ్గుబాటి, నల్లమిల్లి,వేగుళ్ల శంకుస్థాపన

తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):

అనపర్తి : విద్యా ద్వారానే అభివృద్ధి సాధ్యమని దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలో ఉందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం పీరా రామచంద్రపురం జెడ్పీ హైస్కూల్లో రూ.72 లక్షల వ్యయంతో నిర్మించిన అదనపు తరగతి గదులు ఎంపీ పురంధేశ్వరి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర ప్రారంభించారు.అనంతరంనియోజకవర్గ కేంద్రం అనపర్తి నుండి మండపేట రూరల్ మండలం అర్తమూరు వరకు నిర్మించే రూ.ఒక కోటి 60 లక్షల వ్యయంతో నిర్మించే బి టి రోడ్ కి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి,ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను) ఇంకా పలువురు ఎన్ డి ఏ నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









# వెల్జర్ల బీసీ కాలనీ మహిళా కమిటీ ఏర్పాటు..

## ఫరూక్‌నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఆధ్వర్యంలో మహిళల కమిటీ ఎన్నిక

ఫరూక్‌నగర్ మండలం వెల్జర్ల బీసీ కాలనీలో నూతన మహిళా కమిటీని ఏర్పాటు చేశారు. ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కల జలజ ఆధ్వర్యంలో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌదరిగూడ మండల అధ్యక్షురాలు ప్యాట జయశ్రీకాంత్, షాద్‌నగర్ టౌన్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఫరూక్‌నగర్ మండల ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జక్కల జలజ మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో మహిళా కమిటీలను ఏర్పాటు చేస్తామని, మహిళలందరూ ముందుకు వచ్చి రాజకీయంగా, సామాజికంగా బలపడాలని పిలుపునిచ్చారు. ఈ లక్ష్యంతో తాను నిత్యం మండలంలోని గ్రామాల్లో పర్యటిస్తూ, మహిళలను ఏకతాటిపైకి తీసుకువస్తున్నట్లు ఆమె తెలియజేశారు. నూతనంగా అధ్యక్షురాలుగా దొడల మంజుల, ఉపాధ్యక్షురాలుగా చాకలి అనిత, ప్రధాన కార్యదర్శిగా డి. సద్గుణ, కార్యదర్శిగా సంజన, సహాయ కార్యదర్శిగా సి. జ్యోతి, కోశాధికారిగా కర్ణం కళావతిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..




# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు టేకులపల్లి గ్రామస్తుల కృతజ్ఞతలు

కొందుర్గు మండలం ఉత్తరాస్ పల్లి టేకులపల్లి మధ్య గల వంతెన వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిని టేకులపల్లి గ్రామస్తులకు విద్యార్థులకు రవాణా సౌకర్యం చాలా ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి, పహిల్వాన్, మల్లేష్ లు గౌరవ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ అన్న గారి దృష్టికి తీసుకుని వెళ్ళగా ఇప్పటికే ఈ నూతన వంతెన కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని త్వరలో టేకులపల్లి గ్రామస్తుల చిరకాల వాంఛ బ్రిడ్జ్ నిర్మాణం ప్రారంభం అవుతుందని అయినా సరే గ్రామస్తులకి రైతులకి విద్యార్థులకి రవాణా సౌకర్యం ఇబ్బంది అవుతుందని తాత్కాలిక మరమ్మత్తుల నిమిత్తం ప్రభుత్వంతో సంబంధం లేకుండా తాను సొంతంగా మరమ్మతులు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీ నాయకులు శాసనసభ్యులు వీరపల్లి శంకరన్న ఆదేశానుసారం తాత్కాలికంగా మరమ్మత్తులు పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు వీర్లపల్లి శంకరన్నకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ అడిగిన వెంబడే సమస్యను తన సొంత నిధులతో పూర్తి చేయించిన గౌరవ శాసనసభ్యునికి రాబోయే రోజుల్లో మా గ్రామస్తుల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు కోవూరు పురుషోత్తం రెడ్డి, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, శశిధర్ రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు శేఖర్, ప్రభాకర్ రెడ్డి, శివకుమార్, అయ్యప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు..



# షాద్ నగర్ లో ప్రైవేట్ స్కూల్స్ దందాలు

**ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి పత్రం**

**ఒక పేరుతో పాఠశాల పర్మిషన్ తీసుకొని ఇంకో పేరుతో పాఠశాలలు నడుపుతున్న మానేజ్మెంట్**

**వెంటనే చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్ పాఠశాలల దందాలు నడుస్తున్నాయని**

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్ ఆరోపించారు. బుధవారం మండల విద్యాశాఖ అధికారి మనోహర్ కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు, మంచి మౌలిక వసతులు, మరియు నాణ్యమైన విద్యను అందిస్తామని చెప్పుకుంటాయి. కానీ, ఈ సౌకర్యాల పేరుతో వసూలు చేసే అధిక ఫీజులు తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఫీజులలో ట్యూషన్ ఫీజు మాత్రమే కాకుండా, ప్రవేశ రుసుము, రవాణా రుసుము, కార్యకలాప రుసుము, మరియు నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు, పుస్తకాల కోసం అదనపు ఖర్చులు కూడా ఉంటాయి. ఈ ఖర్చులు మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయ కుటుంబాలకు భరించలేని స్థాయిలో ఉంటాయి.నోట్‌బుక్స్ ఖర్చు - ఒక ఆందోళన ప్రైవేట్ స్కూల్స్ తరచూ విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు, మరియు ఇతర అవసరమైన సామగ్రిని తమ స్కూల్ నుండి మాత్రమే కొనుగోలు చేయమని బలవంతం చేస్తాయి. ఈ నోట్‌బుక్స్ ధరలు సాధారణ మార్కెట్ ధరల కంటే చాలా ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణకు, ఒక స్కూల్ అందించే నోట్‌బుక్ ఇందులో స్కూల్ లోగో లేదా బ్రాండ్ పేరు ఉంటుందని చెప్పి, అధిక ధరను సమర్థించుకుంటాయి. ఈ విధానం తల్లిదండ్రులకు అనవసర ఖర్చును తప్పనిసరి చేస్తుంది....షాద్ నగర్ లో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు వారికీ ఎలా నచ్చితే ఆలా ఫీజులు వసూలు చేస్తూ పాఠ్యపుస్తకాలు మా దగ్గరే కొనాలి అని విద్యార్థుల తల్లిదండ్రులకు ఇబ్బంది కలుగజేస్తున్నారు... మరియు ఒక పేరుతో పెర్మిషన్ తీసుకొని ఇంకో పేరు పెట్టి విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను




మోసం చేస్తున్నారు కాబట్టి ఎంఈఓ ఈ విషయాలపై వెంటనే స్పందించాలి అని లేకుంటే ఎస్ఎఫ్ఐ గా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి శివశంకర్, వినయ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.. %ఖూ

# రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నాం

**షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్**

**రైతుల ఖాతాలో జమవుతున్న రైతు భరోసా డబ్బులు**

**నియోజకవర్గ వ్యాప్తంగా 55 వేల 925 మంది రైతుల ఖాతాలో 37 కోట్ల 80 లక్షలు..**

వానాకాలం సీజన్ కు రైతు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధుల విడుదల కొనసాగుతోందనీ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన నేపథ్యంలో మహ్మద్ అలీ ఖాన్ బాబర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. షాద్ నగర్ నియోజకవర్గంలో 55,925 మంది రైతులకు ఖాతాల్లో 37 కోట్ల 80 లక్షల 75 వేల 627 రూపాయలు జమ చేసినట్లు మహమ్మద్ అలీఖాన్ బాబర్ తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు తొమ్మిది రోజుల్లో జమ చేయనున్నట్లు తెలిపారని, ముఖ్యమంత్రి ప్రకటన నేపథ్యంలో ప్రభుత్వం నుంచి మొదటి రోజు షాద్ నగర్ నియోజకవర్గ రైతుల ఖాతాల్లో సాగు సాయం అందినట్లు తెలిపారు. నియోజక వర్గ పరిధిలోని ఫరూక్ నగర్ మండల పరిధిలోని 14 వేల 36 మంది రైతులకు ఖాతాలో 9 కోట్ల నాలుగు లక్షల 75 వేల 395 రూపాయలు, జిల్లేడు చౌదరిగూడ మండల పరిధిలోని 9002 రైతుల ఖాతాలో 6 కోట్ల 41 లక్షల,11 వేల 479 రూపాయలు, కొందూరు మండలం పరిధిలోని 8783 మంది రైతుల ఖాతాలో 6 కోట్ల 16 లక్షల 75 వేల 942 రూపాయలు, కేశంపేట మండల పరిధిలోని 12,839 మంది రైతుల ఖాతాలో 9 కోట్ల 39 లక్షల 82 వేల948 రూపాయలు, కొత్తూరు మండల పరిధిలోని 5,143 మంది రైతుల ఖాతాలో రెండు కోట్ల 97 లక్షల 77 వేల,711 రూపాయలు, నందిగామ మండల పరిధిలోని 5,842 మంది రైతుల ఖాతాలో మూడు కోట్ల 30 లక్షల 52,156 రూపాయలు జమ అయినట్లు తెలిపారు. రోజువారీగా మరింత మంది రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేస్తామని తెలిపారు. ఇంకా నియోజకవర్గంలో రైతుల ఖాతాల వివరాలు అందించని వారు వెంటనే మండల వ్యవసాయ విస్తరణ అధికారికి లేదా మండల వ్యవసాయ అధికారికి అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పెట్టుబడి సాయాన్ని లబ్ధి పొందాలని రైతులకు సూచించారు.

## రైతు భరోసా విషయంలో వాళ్లు ప్రశ్నిస్తే ఎలా..?

రైతుభరోసా విషయంలో బీఆర్ఎస్ నాయకులకు తమ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక సందర్భంలో మినహా వానాకాలం రైతుబంధు సహాయం ఎప్పుడు సాగు కాలానికి ముందుగా ఇవ్వలేక పోయిందని ప్రతిసారి ఆలస్యంగానే రైతుబంధు నిధులు రైతుల ఖాతాలలోకి జమ చేశారని విమర్శించారు. అదికూడా 10వ నెల వరకు కొనసాగేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగానే ఉన్నా మా ప్రభుత్వంలో మాత్రం రైతులకు ఏ పథకాలను ఆపడం లేదన్నారు. రైతుల సంక్షేమం కోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉందనేందుకు ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు ఆత్మ విమర్శ చేసుకొని మా ప్రభుత్వంపై విమర్శలు



మానుకోవాలన్నారు. లేదంటే బీఆర్ఎస్ ను తెలంగాణ రైతాంగం ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితులలోనైనా తెలంగాణ రైతాంగం కోసం మా ప్రభుత్వం నిలబడుతుందని, వారి సంక్షేమమే మా ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. రైతుల సంక్షేమం విషయంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు..

# కెపిహెచ్బి కాలనీ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు చేయాలని బండి రమేష్ వినతి...

తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి

నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసమై టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఎండి గౌతమ్ ను బుధవారం వారి కార్యాలయాల్లో కలిశారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు ఎప్పటినుంచో పెండింగ్ ఉండడాన్ని రమేష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్థానిక నివాసుల సౌకర్యార్థం వాటిని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం హై లెవెల్ కమిటీని నియమించాలని వారిని బండిరమేష్ కోరారు. హౌసింగ్ బోర్డు ఇళ్ళు లబ్ధిదారులకు కేటాయించి సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ రిజిస్ట్రేషన్స్ కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దాదాపు 630 అల్పాదాయ వర్గాల గృహాలతోపాటు, 270 సంపూర్ణ గృహాలు హిందూ ప్రాజెక్టులోని విల్లాలు, ఫ్లాట్స్, మంజీరా ఫ్లాట్స్ కేవలం చిన్న చిన్న కారణాలతో రిజిస్ట్రేషన్స్ ఆగిపోయాయన్నా రూ. అలాగే జేఎన్టీయూ పక్కన ఉన్న సాయి నగర్ ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చిట్కో ప్రాజెక్ట్ విషయంలోనూ త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు వారికి బండి రమేష్ వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చినట్లు బండి రమేష్ పేర్కొన్నారు.



# రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన








### షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్

### ప్రజల వద్దకే భూ పరిపాలన

### ఫరూక్ నగర్ లో తహసిల్దార్ పార్థసారథి ఆధ్వర్యంలో ఘనంగా రెవెన్యూ సదస్సు

### వివిధ సమస్యలతో ప్రభుత్వానికి 33 దరఖాస్తులు

గతంలో జరిగిన తప్పులను సరి చేసేందుకు రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి, భూ పరిపాలనను ప్రజల వద్దకే తీసుకెళుతున్నామని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఫరూక్ నగర్ మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సును స్థానిక తహసిల్దార్ పార్థసారథి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ హాజరయ్యారు. సదస్సులో మొత్తం వివిధ సమస్యలపై 33 దరఖాస్తులు వచ్చాయని మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తెలిపారు. ఖాతాల మార్పిడి కోసం 17 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అదేవిధంగా సర్వే నెంబర్ల సవరణలు 2 దరఖాస్తులు, భూములకు సంబంధించిన హద్దుల సవరణలు 6 దరఖాస్తులు, నిషేధిత స్థలాలను తీసివేయుట 5 దరఖాస్తులు, డిజిటల్ సంతకాలు 1 దరఖాస్తు,ఇళ్ల స్థలాల సవరణలకు సంబంధించిన మరొక దరఖాస్తు ప్రవీణ్ సదస్సు సందర్భంగా ప్రజలు ప్రభుత్వానికి అందజేసినట్లు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న నేపథ్యంలో భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిన తర్వాత నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు గుర్తు చేశారు. 'ప్రజల వద్దకే రెవెన్యూ' నినాదంతో భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కరిస్తామని చెప్పారు. అనేక గ్రామాల్లో సాదాబైనామా దరఖాస్తులూ ఉన్నాయని, ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నందున... త్వరలో పరిష్కారం చూపుతా మన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా రెవెన్యూ శాఖ ఉంటుందని, అధికారులు సమర్థవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం ఆశించిన ఫలితాలు వస్తాయన్నారు. గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను.. గ్రామ స్థాయిలో అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందన్నారు. రెవెన్యూ అధికారులు మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలని సూచించారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటించి భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల వద్దకు వెళ్లే రెవెన్యూ బృందం కూడా మానవతా దృక్పథంతో వ్యవహరించి ప్రజలతో మమేకం కావాలని పిలుపునిచ్చారు. భూభారతి చట్టం దేశానికి రోల్ మోడల్‌గా నిలవనుందని ప్రశంసించారు. ఈ సదస్సులో తహసిల్దార్ పార్థసారథి, కాంగ్రెస్ మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సర్వర్ పాషా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగమోని సత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. %ఖూ

## వికసించకుండానే వాడిపోతున్న రాజీవ్ యువ వికాస్ పథకం.

### లబ్ధిదారులకు మొండి చేయి చూపిస్తున్న కాంగ్రెస్ సర్కార్.

**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూన్ 18**

బుధవారం రోజు జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు ఆదేశాల మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో బారాస నాయకులు మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం పథకం కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీల వల్లే విజయవంతంగా చెత్తబుట్టలోకి చేరిపోయిందని ఈ పథకం అమలు విధానం పై పునరు ఆలోచన చేస్తామని రాష్ట్ర క్యాబినెట్ తెలంగాణ యువతపై ఓ పిడుగు ను పడేసిందని బారాస నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నామారవి కిరణ్, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు బండి మోహన్, యువ నాయకులు దీపక్, బిఆర్ఎస్ అధ్యక్షులు రాకేష్ ,బి ఆర్ ఎస్ వి పట్టణ అధ్యక్షులు ఓంకార్ ర్, ఫయాజ్, రోహిత్, శ్రీనాథ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




## పేద రైతు కళ్ళల్లో ఆనందం

### రంగారెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి రోహిత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర రథసారథి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ రైతు అనేవారు సుఖంగా ఉంటేనే రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటుందని రంగారెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి రోహిత్ రెడ్డి అన్నారు. శ్రీ రంగాపూర్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిన్నటి వరకు రంగారెడ్డి జిల్లాలో మొత్తం 1,87,435 రైతులకి 127, 88, 97,261 డబ్బులు జమ అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. నమ్మిన కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం ఈరోజు రైతు భరోసా ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా అర్హులైన వారికి అమలు చేయడం జరుగుతుంది అని భీమిడి రోహిత్ రెడ్డి అన్నారు. దేశంలోనే ఒకేసారి రెండు లక్షలకు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేక రైతులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రుణమాఫీ జరిగిన తరువాత ఎంతో ఆనందంతో ప్రజా ప్రభుత్వాన్ని మెచ్చుకోవడం జరుగుతుందనీ తెలిపారు. దీని చూసి ఓర్వలేక పోతున్నారు టిఆర్ఎస్ నాయకులనీ విమర్శించారు. ప్రతి రైతు సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రానున్న రోజుల్లో మరింత మేలైన విధంగా పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కాగుల శివరాజ్ యాదవ్ నాయకులు నర్సింలు, ప్రదీప్ హరి మరియు రైతులు పాల్గొన్నారు.. %ఖూ



# బస్సు పాస్ చార్జీలు పెంపు.. విద్యార్థులను విద్యకు దూరం చేయడమే



### బస్సు పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ కు వినతి

రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థ విద్యార్థుల బస్ పాస్ చార్జీలపై 20 శాతం పెంపు వలన పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడుతుందని వెంటనే పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పవన్ చవాన్, సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ప్రభుత్వంని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్, ఆకాష్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు నిమిత్తం ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్లి చదువుని కొనసాగిస్తున్న పరిస్థితి ఉందని, ఇప్పటికే పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువు కోడానికి సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వ కళాశాలలు చదువుతూ తమ చదువును కొనసాగిస్తున్న టువంటి తరుణంలో రాష్ట్రవ్యాప్తంగా బస్ చార్జీలు పెంపుతో పేద విద్యార్థుల పై మరింత భారం పడుతుందన్నారు. పేద విద్యార్థులను విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల బస్ పాస్ చార్జీలు 20 శాతానికి పైగా పెంచుతున్నామని ఆర్టీసీ సంస్థ ప్రకటించినదని విద్యార్థులు బస్సు పాస్ ధర 20% పెంపును అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ వ్యతిరేకిస్తుందన్నారు ప్రస్తుతం పెరిగిన ఖర్చులు కారణంగా విద్యార్థులు బస్సు పాసు ధరలు పెంచినట్లు అధికారులు వెల్లడించడం తగదన్నారు. పెంచిన ధరలతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారుగా కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నప్పటికీ,బస్ పాస్ ధరలు పెంచడం ఎంతవరకు సబబు అని అన్నారు. విద్యార్థుల పెంచిన బస్సు పాస్ ధరలను తగ్గించి విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య రంగారెడ్డి జిల్లా జిల్లా సమితి డిమాండ్ చేస్తున్నామన్నారు. బస్ పాస్ పెంపు తో విద్యార్థులు తల్లిదండ్రులకు ఆర్థికంగా భారం కానున్నదని రాష్ట్రవ్యాప్తంగా సుమారుగా 11 లక్షల వరకు బస్సు పాసులు ఉన్నాయని విద్యార్థుల పైన అధిక భారం మోపకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని విద్యార్థుల పెంచిన బస్ పాసులు ధరలు తగ్గించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ నాయకులు ఆకాష్,రాహుల్, శ్రీను, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు..

## దివంగత మాగంటి గోపీనాథ్ దశదినకర్మకు హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

### పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకులు

జేఆర్‌సీ కన్వెన్షన్ సెంటర్లో జరిగిన బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే,హైదరాబాద్ అధ్యక్షులు దివంగత మాగంటి గోపీనాథ్ దశదినకర్మకు హాజరై,వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు,పార్టీ సీనియర్ నాయకులు తదితరులు మాగంటి గోపీనాథ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు..





# తెలంగాణ రాష్ట్రంలో అసలైన 'సన్యాసులు' కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే...

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

వంద ఏండ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ కండువా మనది ఎవ్వరైనా నేతలు వచ్చినప్పుడు కేవలం కాంగ్రెస్ కండువాలు మాత్రమే కప్పాలి దేవాలయాల్లో కప్పే కండువాలు రాజకీయ వేదికపై పెట్టొద్దనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.గాంధీ భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడారు. ఫార్ములా ఈ-కార్ రేసులో అడ్డంగా బుక్కైన కేటీఆర్ ఇప్పుడు ఎన్నికేసులైనా పెట్టుకోండి జైలుకైనా వెళ్లడానికి సిద్ధం అని కేటీఆర్ అనడం సిగ్గుచేటు అన్నారు. ఏసీబీ అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక నీళ్లు నములుతున్న కేటీఆర్ ఫార్ములా రేసు పేరుతో కోట్లు దొబ్బాడని జైలుకు వెళ్లక తప్పదనీ జోస్యం చెప్పారు. కేటీఆర్ ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడా, అవినీతి చేస్తే కేసులు వస్తాయ్ ఇవి లొట్టపీసు కేసులు కావు అన్నారు. ఇప్పుడు బావ బామ్మర్దులతో కలిసి లొట్టపీసు కేసులకు చుచ్చు పోసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కేటిఆర్ పేరు ఇకపై లొట్టపీసు కేటిఆర్ గా పిలవాలి అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ స్కాంలో నేను అడిగాకే అరవింద్ కుమార్ డబ్బులు ట్రాన్స్ఫర్ చేశారని కేటిఆర్ అంటున్నార నీ విచారణకు వస్తే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. ఏసీబీ అధికారులకు సెల్‌ఫోన్లు ఇచ్చి నిజాయితీ నిరూపించుకోవాలి అన్నారు. దోచుకుని దబాయిస్తామంటే కుదరదు కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ లేకుంటే మీకు పుట్టగతులే ఉండేవి కావనీ కాంగ్రెస్ చేసిన మేలును మరచిపోవడం మీ సంస్కారం అన్నారు. తెలంగాణ ప్రజల ధనాన్ని దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నేతలని రేవంత్ రెడ్డి పై వేసిన కేసులన్నీ ఆయన ఒక్కడే ఎదుర్కొన్నాడనీ గుర్తు చేశారు. ఇప్పుడు సన్యాసి పరిపాలన సాగిస్తున్నది రేవంత్ రెడ్డి అని కేటీఆర్ వ్యాక్యాలు చేస్తున్నారనీ వాస్తవానికి అసలైన 'సన్యాసులు' కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్య, ఇతరుల హక్కులు హరించే ధైర్యం మీకు ఎవరు ఇచ్చారనీ 15 రోజుల్లో 618 లీడర్ల ఫోన్లను ట్యాప్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇది ప్రజాస్వామ్యమా ఇది గోప్యత హక్కుల మీద దాడికాదా అన్నారు. తెలంగాణ సమాజం మీ దుర్బుద్ధిని ఎప్పటికీ క్షమించదనీ సత్యం శ్రీరంగం దుయ్యబట్టారు.



# సమాజానికి వైద్యుడే కీలకం

## షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్

### ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం చేసిన పలువురు ప్రముఖులు

సమాజంలో వైద్యులే ఎంతో కీలకమని, ఆపత్కాలంలో వైద్యులు దైవంతో సమానమని షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ అన్నారు. ఉత్తమ డాక్టర్ గా ఇటీవల అవార్డు అందుకున్న షాద్ నగర్ పట్టణానికి చెందిన డాక్టర్ మిర్యాల వెంకట రమణను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, ప్రముఖ వ్యాపారవేత్త గజవాడ హనుమంతు, కిషన్ సెట్ తదితరులు కలిసి శాలువాతో సన్మానించారు. చేసిన సేవలను గుర్తించి పురస్కారాలు అందజేయడం వల్ల మరింత ప్రోత్సాహంతో తమ రంగంలో తాము సేవలు అందించవచ్చని సూచించారు. అవార్డు గ్రహీతగా ఇలాంటివి మరెన్నో విజయాలు వరించాలని అభినందిస్తూ ఆశీర్వదించారు. వైద్యులు దైవంతో సమానమని అందుకే వైద్యం నారాయణ హరి అనే నానుడి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త పలబట్ల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# రాందేవ్ రావ్ ఆసుపత్రిలో మార్చురీ యూనిట్ను ప్రారంభించిన పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ...

**తెలుగు వెలుగు ప్రతినిధి**
**శేర్లింగంపల్లి**

కూకట్పల్లిలో గల రాందేవ్ రావు ఆసుపత్రిలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో రూ. 10 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన మార్చురీ యూనిట్ ను రాందేవ్ రావు కుమారుడు విక్రమ్ దేవ్ రావ్, కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,రోటరీ క్లబ్ సభ్యులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మార్చురీ యూనిట్ ప్రాంభించుకోవడం ద్వారా ఇక్కడి ప్రాంత వాసులకు ఉపయోగకరంగ ఉంటుందని, ఉస్మానియా, గాంధీ, నిమ్స్ ఆసుపత్రిలలో మాత్రమే ఉండే మార్చురీ యూనిట్ రామ్ దేవ్ రావు ఆసుపత్రిలో ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. సామాజిక దృక్పథంతో సమాజ హితం మార్చురీ యూనిట్ ను ఏర్పాటు చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ వారిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నామని తెలిపారు. రాం దేవ్ రావు ఆసుపత్రి లో అన్నిరకాల వైద్య సేవలు పేద ,మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందిస్తున్నారని, పేద ,మధ్య తరగతి ప్రజలకు సంజీవని లాంటిది బాబా రామ్ దేవ్ రావు ఆసుపత్రి అని మెరుగైన వైద్య సేవలు అందిస్తు ప్రజల మన్ననలు పొందుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ హైదరాబాద్ డిస్ట్రిక్ గవర్నర్ శరత్ చౌదరి,చారటర్ ప్రెసిడెంట్ కిలారు వేణు బాబు, ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సెక్రెటరీ శివరామకృష్ణ, డైరెక్టర్ కమ్యూనిటీ సర్వీసెస్ విజయ్ భాస్కర్, డాక్టర్ యో భూ, నాయకులు సంజీవ రెడ్డి, ఎండి ఇబ్రహీం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ట్యాపింగ్ అంశాలు నిజమే..!

## కాంగ్రెస్ మాజీ జెడ్పీటీసీ కాంగ్రెస్ నేత శ్యాంసుందర్ రెడ్డి

### షాద్ నగర్ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సంచలన కామెంట్స్



గత శాసనసభ ఎన్నికలలో చాలా మంది కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లు కూడా ట్యాపింగ్ జరిగిందని షాద్ నగర్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నేత, కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫోన్ టాపింగ్ వ్యవహారంపై జరుగుతున్న చర్చల సందర్భంగా ఆయన స్పందించారు. గత ఎన్నికల్లో ఎంతోమంది ప్రముఖ నాయకుల జర్నలిస్టుల ఇతర సామాజికవేత్తల వ్యాపారస్తుల ఆయా రంగాలకు చెందిన వారి ఫోన్ నెంబర్లు ట్యాపింగ్ జరిగిన మాట వాస్తవమేనని పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఎవరితో మాట్లాడిన వారితో అప్పటి అధికార పార్టీ నాయకులు వెళ్లి మాట్లాడేవారని అలాగే అనేక సందర్భాల్లో అలాంటి పరిస్థితులు తనకు ఎదురైనట్లు శ్యాంసుందర్ రెడ్డి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రాజకీయ సమీకరణలో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు లేదా ఇతర సమయాల్లో ఎవరితోనైనా ఫోన్లో మాట్లాడినా వెంటనే మళ్లీ వారికి ఫోన్లో వచ్చేవని కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలు లబ్ధి చేరనీయకుండా కొందరు అడ్డుకున్నారని దీని వెనుక పెద్ద కుట్రే జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరిగిన కొన్ని టాపింగ్ విషయాలను ఆయన వివరించారు. వ్యక్తిగత గోపిక తదితర అంశాల విషయంలో రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘించి గత ప్రభుత్వ పెద్దలు తమ ఇష్టానుసారంగా వ్యవహరించాలని విషయం ఇప్పుడు ఎంతో ఆవేదన కలిగిస్తుందని పేర్కొన్నారు. దొంగ చాటుగా సంభాషణలు విని ఏం సాధిస్తారని? ప్రజలు ఎప్పుడు ఎవరికి ఏం చేయాలో తెలుసని అతిగా ఆశపడ్డవారు బాగుపడ్డట్టు చరిత్రలో వినలేదని శ్యాంసుందర్ రెడ్డి తనదైన శైలిలో మాట్లాడారు. ఫోన్ టాపింగ్ విషయం మాత్రం100% నిజమేనని ఇందులో ఇలాంటి సందేహం లేదని రాష్ట్రవ్యాప్తంగా వేలాదిమంది నెంబర్లు ఇచ్చి మరి టాపింగ్ చేయించారని ఈ పాపం ఊరికే పోలేదని శ్యాంసుందర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.. %ఖా

# భూభారతితో భూ సమస్యలు సత్వర పరిష్కారం

## రెవెన్యూ డివిజనల్ అధికారి వి. శేఖర్ రెడ్డి,

**వలిగొండ జూన్ 17**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు భూ భారతి చట్టం ద్వారా రైతులకు సత్వర న్యాయం జరుగుతుందని ఆర్డీవో వి.శేఖర్ రెడ్డిఅన్నారు.బుధవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు లో బాగంగా వలిగొండ గ్రామపంచాయతీ ఆవరణలో రైతులు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఆర్డిఓ సదస్సులో హాజరై రైతులతో మాట్లాడి భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను రైతులు వినియోగించుకోవాలన్నారు. భూ సమస్య ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలని, అట్టి దరఖాస్తులు నేరుగా మీ గ్రామాలలో మీ ఇంటి వద్దనే రెవెన్యూ అధికారులు దరఖాస్తులు పరిశీలించి, పరిష్కరిస్తారన్నారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా చట్ట ప్రకారం రైతులకు మేలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పెండింగ్ లో ఉన్న భూ సమస్యల పై తగిన ఆధారాలతో ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో దరఖాస్తులు సమర్పించాలని రైతులకు సూచించారు. రైతులు ఇచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి రెవెన్యూ అధికారులు చిత్తశుద్ధితో మీ గ్రామాల వద్దనే భూ సమస్యలు పరిష్కరిస్తారన్నారు. భూభారతిలో దరఖాస్తు పెట్టుకుంటే రైతులు అర్జీతోపాటు పాసుపుస్తకం సమస్యలకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందజేయాలని అందజేసిన రోజే రెవెన్యూ అధికారులు మీ గ్రామంలోని పరిశీలించి కోర్టు పరిధిలో ఉన్న అర్జీల మినహా మిగతా వాటిని పరిష్కరిస్తారన్నారు. ఈ సదస్సులో తహసిల్దార్ జి. దశరథ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పి మనోహర్ తోపాటు రెవిన్యూ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల రక్షణే షీ టీం కర్తవ్యం




మహిళల రక్షణే షీ టీం కర్తవ్యం అని షీ టీం ఇన్చార్జ్ బుచ్చయ్య తెలిపారు. షాద్ నగర్ నియోజకవర్గం కమ్మదనం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో షి టీం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫేస్బుక్ వాట్సప్ ఇంస్టాగ్రామ్ లాంటివి విద్యార్థి దశలో ఉపయోగించకూడదని సూచించారు. అత్యవసర పరిస్థితులలో ఉపయోగించిన వాటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ నెంబర్100కి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ విద్యుల్లత మాట్లాడుతూ షీ టీం ఇంచార్జ్ బుచ్చయ్యకు విద్యార్థులకు అవగాహన కల్పించిన షీ టీం సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కౌకుంట్లలో వంశీకృష్ణ జ్ఞాపకార్థం నూతన బస్టాండ్ ప్రారంభోత్సవం

**-వంశీకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించి, మౌనం పాటించిన గ్రామస్తులు, మిత్రులు...**

**-స్నేహ గణేష్ మిత్ర బృందం చొరవతో బస్టాండ్ ఏర్పాటు..**





**దేవరకద్ర ,జూన్ 18**
**(తెలుగు వెలుగు న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ పక్కన కీ.శే.వంశీకృష్ణ జ్ఞాపకార్థంగా నూతన బస్టాండ్ ను బుధవారం స్నేహ గణేష్ మిత్రబృందం మరియు గ్రామ పెద్దలు ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇది ఆయన జ్ఞాపకానికి నిజమైన నివాళి మాత్రమే కాకుండా గ్రామ ప్రజలకు ఉపయోగపడే మహత్తర సేవా కూడ అని అన్నారు. ఈ స్ఫూర్తితో మరెన్నో మంచి పనులు జరగాలని ఆశిస్తున్నామన్నారు.వంశీ స్మృతి ఇలా నలుగురి




సేవగా నిలవాలన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన స్నేహ గణేష్ మిత్ర బృందానికి పలువురు అభినందించారు. అదేవిధంగా స్నేహ గణేష్ మిత్ర బృందం మాట్లాడుతూ నవ్వుతూ బతకాలిరా తమ్ముడు.. అంటూ ఎల్లప్పుడూ నవ్వుతూ అందరినీ నవ్విస్తూ, జోకులు వేసే, వంశీకృష్ణ జ్ఞాపకాలు ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నామన్నారు. అనంతరం వంశీకృష్ణ చిత్రపటానికి నివాళులు అర్పించి, రెండు నిమిషాలు గ్రామ పెద్దలు, స్నేహ గణేష్ మిత్రబృందం మౌనం పాటించారు. అనంతరం వంశీకృష్ణ జ్ఞాపకార్థం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బస్టాండ్ ను వారి కుటుంబ సభ్యులతో కలసి ప్రారంభించారు. నీ బస్టాండ్ ను కౌకుంట్ల ప్రజానీకానికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో వై.కిషన్ రావు, గాండ్ల శ్రీకాంత్, తుమ్మల కిరణ్ కుమార్ రెడ్డి, కేబీఆర్ గౌడ్ ,జాంగిర్, కావలి శేఖర్,నీలి శ్రీనివాసులు, నీలి నర్సింలు, ఉల్లి నరేష్, రవీందర్ రెడ్డి, కురువ బాలు, శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, గుముడాల రవి, కృపాదానం, ప్రభు, చంద్రారెడ్డి, బడుగుల రాజు, మరియు స్నేహ గణేష్ మిత్ర బృందం, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దేవరకద్రలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి..

**దేవరకద్ర, జూన్ 18(తెలుగు వెలుగు న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లాదేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో గురువారం దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్) ఆదేశాల మేరకు ఉదయం 9:00 గంటలకు స్థానిక పాత బస్టాండ్ వద్ద భావి భారత ప్రధాని శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర మండల అధ్యక్షుడు బూనేటి అంజిల్ రెడ్డి బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.
కావున ఈ కార్యక్రమంలో ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సేవాదళ్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం భూనేటి అంజిల్ రెడ్డి కోరారు.

# గో సంరక్షణకు సమగ్ర విధానం..! ప్రత్యేక కమిటీ ఏర్పాటు

## - సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు అభినందనీయం

### - అనాకులం గోకులం గోశాల మక్తల్ నిర్వాహకులు కొడంగల్ రఘు ప్రసన్న భట్

**మక్తల్, జూన్ 18**
**(తెలుగు వెలుగు ప్రతినిధి)**

రాష్ట్రంలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాలల అభివృద్ధికి ప్రణాళిక చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు మరియు ఆ శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారికి ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాననీ రఘు ప్రసన్న భట్టు తెలిపారు . రాష్ట్రంలో గో సంరక్షణకు సమగ్ర విధానం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పశుసంవర్ధక శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరిల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో అధికారులను ఆదేశించడం ఎంతో అభినందనీయమని అనాకులం గోకులం గోశాల మక్తల్ నిర్వాహకులు కొడంగల్ రఘు ప్రసన్న భట్ అన్నారు.

ఈ సందర్భంగా బుధవారం రఘు ప్రసన్న బట్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గోసంరక్షణకు సమగ్ర విధానాలను అవలంబించే విధంగా, ఇందుకోసం వివిధ రాష్ట్రాల్లోని విధానాల అధ్యయనానికి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని సీఎం నియమించడం ఎంతో సంతోషం అన్నారు . పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావులను కమిటీలో ఏర్పాటు చేయడం గోరక్షణకు ఒక అడుగు ముందుకు వేసినట్టు అనిపించింది అని రఘు ప్రసన్న భట్ అన్నారు .

రాష్ట్రంలో గో సంరక్షణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం తన నివాసంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మాత్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో అధికారులతో సమీక్ష నిర్వహించి మన సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం, భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకోవడంతో పాటు గోవుల సంరక్షణే ప్రధానంగా విధానాల రూపకల్పన ఉండాలని అభిప్రాయపడ్డారు. భక్తులు గోశాలలకు పెద్ద సంఖ్యలో గోవులు దానం చేస్తున్నారని... స్థలాభావం, ఇతర సమస్యలతో అవి తరచూ మృత్యువాత పడుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేయడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించడం మే ఇందుకు కారణమని రఘు ప్రసన్న భట్ అన్నారు .భక్తితో గోసేవ చేస్తున్న కొద్ది మంది ముఖ్య మంత్రులలో మన రేవంత్ రెడ్డి ఒకరు ఉండటము అభినందనీయమన్నారు .ప్రతి గ్రామ గ్రామ న గోశాలలను ఏర్పాటు చేస్తూ, ప్రకృతి



వ్యవసాయం చేసే విదంగా ప్రతి రైతుకు అవగాహనా కలిగే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు రఘు ప్రసన్న భట్ తెలిపారు .

# మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి ని కలిసిన ఆల్ ఇండియా ఐఎన్టీయూసీ నాయకులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**

హైదరాబాదులోని సెక్రటేరియట్లో తెలంగాణ రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ నూతన మంత్రిగా పదవి బాధ్యతలు చేపడుతున్న సందర్భంగా మంత్రి గడ్డం వివేక వెంకటస్వామిని ఆల్ ఇండియా ఐఎన్టీయూసీ సీనియర్ సెక్రటరీ, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ , సీనియర్ కార్మిక నాయకుడు బాబర్ సలీం పాషా నేతృత్వంలో రాష్ట్ర ఐఎన్టియుసి పక్షాన కలసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆల్ ఇండియా ఐఎన్టి యుసి, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి , నేషనల్ ఐఎన్టీయూసీ సెక్రటరీ , మున్సిపల్ సహకార్ సాంగ్ జంట నగరాల అధ్యక్షులు ఆదిల్ షరీఫ్ , తెలంగాణ స్టేట్ ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ యాదవ్ , తెలంగాణ స్టేట్ ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ నాగన్న గౌడ్ , తెలంగాణ స్టేట్ ఐఎన్టీయూసీ సెక్రెటరీ , పెద్దపల్లి జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు భూమల చందర్ తదితర రాష్ట్రస్థాయి ఐఎన్టియుసి నాయకులు పాల్గొన్నారు.



# వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలి

### మక్తల్ భాగ్యలక్ష్మి రెడ్డి

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి హెచ్చరించారు. మక్తల్ లోని 167 జాతీయ ప్రధాన రహదారి పై పోలీసులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు నిర్వహించి వాహనదారులు పెండింగ్లో ఉన్న ఈ- ఛాలన్స్ కట్టాలని తెలిపారు. అలాగే వాహనాలకు సరైన పత్రాలు హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించని వారిపై 18 కేసులు నమోదు చేసి 7545/- రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరారు. లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని అన్నారు. ముఖ్యంగా వాహనదారులు ప్రయాణించేటప్పుడు మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ లో, రాష్ డ్రైవింగ్లో వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్లో వాహనాలు నడప రాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదు అని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని మరియు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ఆర్సి లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని వాహనాలకు నెంబర్ ప్లేట్లు కంపల్సరీ ఉండాలని లేనియెడల వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.

### దొంగతనాల నివారణకు చర్యలు.

మక్తల్ మండల కేంద్రంలో బస్టాండ్, బ్యాంకుల వద్ద, ఎటిఎం ల దగ్గర, ప్రధాన చౌరస్తాలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. అనుమానత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దొంగతనాల నివారణకు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. మక్తల్ లో ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా తిరుగుతున్న, కనిపించిన అట్టి వ్యక్తుల సమాచారం లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకుంటమని ఎస్ఐ తెలిపారు.




# హైదరాబాద్ జిల్లా కలెక్టర్కు అభినందనల వెల్లువ...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

హైదరాబాద్ జిల్లాకు నూతనంగా పదవి బాధ్యతలు తీసుకున్న కలెక్టర్ హరిచంద్ర దాసరి ఐఏఎస్ కి పలువురు అభినందనలు తెలియజేశారు. టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణా యాదవ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఏమే ఖాదర్, అసోసియేట్ అధ్యక్షులు ఆశన్న, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ సురేందర్ , ట్రెజరర్ ఎంవి రమణ శ్రీరాములు, డివో రోహిణి, నర్సింలు చారి, ఆర్గనైస్ సెక్రటరీ గౌస్ హుస్సేన్ అలీ, ఏ రాజశేఖర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధిలో ముందు వరుసలో నిలబడేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలెక్టర్ కి జిల్లాలో పనిచేస్తున్న అధికారులు అందరూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ మేడంకి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తామని తెలియజేశారు..



# ఆడపిల్లలను వేధిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు

### షీ టీమ్ పోలీసుల హెచ్చరిక

**నారాయణపేట, జూన్ 18**

**(తెలుగు వెలుగు ప్రతినిధి )**

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోస్గి లోని జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్మెయిలింగ్, సోషల్ మీడియా ద్వారా సెల్ఫోన్లో బ్యాడ్ కామెంట్స్, వ్రాంగ్ కాల్స్, వ్రాంగ్ మెసేజెస్ మొదలగు సమస్యలపై విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ... మహిళలకు విద్యార్థులకు షి టీమ్ పోలీసులు అండగా ఉంటారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం 8712670398 కి కాల్ చేసి సమస్య ని చెప్పవచ్చు అని కంప్లైంట్ ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగ ఉంచడం షీ టీం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు అలాగే ఏ హెచ్ టి యు మానవ అక్రమ రవాణా జరగకుండా నివారించుటకి పనిచేస్తుంది. మానవ అక్రమ రవాణా చేసి ఆర్గాన్స్ అమ్మడం, వెట్టిచాకిరీ చేపించడం, వ్యభిచారం, చైల్డ్ మ్యారేజస్ చేపించడం జరుగుతుంది. ఇలాంటివి జరగకుండా ఏ హెచ్ టి యు పనిచేస్తుంది అని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజస్ సంబంధించిన మహిళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని బాధిత మహిళలు భరోసా సెంటర్ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే అమ్మాయిలకి, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైనా నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చు అని షీ టీమ్ పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి షి టీమ్ పోలీసులు బాలరాజు, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు






# అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో నేడు రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరికి ఘన సన్మానం

### - అయ్యప్ప భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

### - పిలుపునిచ్చిన అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, ఆలయ కమిటీ

**మక్తల్, జూన్ 18( తెలుగు వెలుగు ప్రతినిధి)**

ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప. సమస్త అయ్యప్ప స్వామి భక్తులందరికీ తెలియజేయునది ఏమనగా తేదీ 19.06.25 గురువారం రోజు ఉదయము 9:30 నిమిషములకు రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసులు, కమర్షియల్ ట్యాక్స్ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని అయ్యప్ప కాలనీలో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయానికి గౌరవ అధ్యక్షులు డాక్టర్ వాకిటి శ్రీ హరి విచ్చేస్తున్నారని అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. మంత్రివర్యులైనటువంటి డాక్టర్ వాకిటి శ్రీహరి మొదటిసారిగా అయ్యప్ప స్వామి దేవాలయానికి రావడంతో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ భక్తులు, అయ్యప్ప స్వామి భజన మండలి సభ్యులు అందరి తరపున మంత్రికి సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కావున ఇట్టి సన్మాన కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి భక్తులందరూ విధిగా పాల్గొనాల్సిందిగా అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి. మక్తల్ శాఖ స్వామి సాదరంగా ఆహ్వానిస్తున్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మాజీ ఎంపీపీ చిట్టెడి

**వలిగొండ జూన్ 18**

**తెలుగు వెలుగు**

మండల పరిధిలోని ఆరూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు అందజేస్తామని పేదరిక నిర్మూలనే కాంగ్రెస్ ధ్యేయమని ఆయన అన్నారు. తుమ్మల శ్రీనివాస్, బండారు నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు జినకల దానయ్య, చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ లు బైకాని ముత్యాలు, చంద్రయ్య, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెంబాల శంకర్,సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మత్స్యగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, ఆవుల సత్యనారాయణ, కసిర బోయిన నరసింహ, పెద్దిటి రంగారెడ్డి, చిలుకమర్రి బ్రహ్మాచారి నరసింహ చారి, పిట్టల సుధాకర్ , కళ్లెం కైలాసం,చిలకమర్రి నరసింహ చారి, గ్రామ కార్యదర్శి రమేష్,వెలిమినేటి యాదగిరి,వెలిమినేటి శీను, తదితరులు పాల్గొన్నారు.



# 12.80 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

ధన్వాడ ఎస్సై రాజశేఖర్

ధన్వాడ, జూన్ 18

(తెలుగు వెలుగు ప్రతినిధి)



ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోటూరు గ్రామంలో దాసరి కృష్ణయ్య సన్నాఫ్ చెన్నయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల ఇండ్ల నుండి పిడిఎస్ రైస్ సేకరించి తన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వంచనందున టాస్కోర్స్ ధన్వాడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహిఒచి 12.80 క్వింటాళ్ల పిడిఎస్ రైసు పట్టుకుని పోలీస్ స్టేషన్ కి తరలించి డిటి G. భాస్కర్ పంచనామా అనంతరం దాసరి కృష్ణయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ గారు తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ నిలువ ఉంచిన అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# కార్పోరేషన్ ఎన్నికల్లో సిపిఐ గెలుపు కోసం కృషి చేయండి

రిటైర్డ్ ఉద్యోగులకు సరిపడా మెడిసిన్స్ ఇవ్వాలి.

రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు

గోదావరిఖని జూన్ 18

(తెలుగు వెలుగు ప్రతినిధి)

సింగరేణిలో అనేక సంవత్సరాలు పనిచేసి రిటైర్డ్ అయిన కార్మికులు అదే ఐక్యతతో రాబోయే కాలంలో సిపిఐ పార్టీని వివిధ డివిజన్లో బలోపేతం చేయాలని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్ అన్నారు.బుధవారం స్థానిక భాస్కరరావు భవన్లో ఏర్పాటుచేసిన రిటైర్డ్ కార్మిక సంఘం సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కామ్రేడ్ గోషిక మోహన్,నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్యతో కలిసి కనుక రాజ్ మాట్లాడుతూ రిటైర్డ్ కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణి ప్రగతికి తోడ్పడ్డారనీ,వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సింగరేణి యాజమాన్యం చూడాలని అన్నారు. సింగరేణి హాస్పిటల్ లో వారికి మందుల కొరత లేకుండా చూడాలని బిపి షుగర్,ఇతరాత్ర సమస్యలతో బాధపడేవారికి తక్షణ వైద్య సహాయం అందించాలని ఆయన అన్నారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐని గెలిపించే దిశగా అడుగులు వేయాలని ఆయన కోరారు.రిటైర్డ్ కార్మికుల సలహాలు,సూచనలు తీసుకొని పార్టీని ప్రజా సంఘాలను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.ఈ సభలో రిటైర్డ్ కార్మిక నాయకులు కామ్రేడ్ పడాల కనకరాజు, ఎర్రగొల్ల చేరాలు, దాసరి రామస్వామి, చెప్యాల మహేందర్ రావు, బూడిద మల్లేష్,సిరిసిల్ల మల్లేష్, వి.లక్ష్మీపతి, కల్వల జగన్,దావీదు,మాతంగి బానయ్య, నూకల మొండి. తదితరులు పాల్గొన్నారు.



అంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శి గా కామ్రేడ్ పడాల కనకరాజు, సహాయ కార్యదర్శిగా కామ్రేడ్ ఎర్రగొల్ల చేరాలు,కోశాధికారిగ4,రాపోలు రాజేశ్వర్ రావు లను ఎన్నుకున్నారు.

# వలిగొండ బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా లోడే

వలిగొండ జూన్ 18 తెలుగు వెలుగు ప్రతినిధి



భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల ప్రధాన కార్యదర్శిగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన వర్కట్ పల్లి గ్రామానికి చెందిన లోడే లింగస్వామి గౌడ్ ను జరిగిన పార్టీ వికసిత్ భారత్ కార్య శాల సమావేశంలో జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి గా లోడే లింగస్వామి గౌడ్ ను ప్రకటించారు.ఈ సందర్భంగా లోడే లింగస్వామి గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ కి, అదే విధంగా మండలంలోని జిల్లా, మండల నాయకులకు, పార్టీ సీనియర్ నాయకులకు, బూత్ అధ్యక్షులకు, కార్యకర్త బంధువులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# క్రీడా పాఠశాల కొరకు నిర్వహించిన మండల స్థాయి క్రీడలు

## - జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి

మక్తల్, జూన్ 18 (తెలుగు వెలుగు ప్రతినిధి )

నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి ఆదేశాల మేరకు బుధవారం నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియం గ్రౌండ్లో మక్తల్ మండలంలోని ప్రాథమిక పాఠశాలల బాలబాలికలకు నాలుగో తరగతిలో క్రీడా పాఠశాలలో ప్రవేశం కొరకు మండల స్థాయి క్రీడా ఎంపికలను నారాయణపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలను నిర్వహించారు .మండలంలోని వివిధ గ్రామాల బాలబాలికలు 30 మంది పాల్గొన్నారు. ఈ మండల స్థాయి క్రీడా ఎంపికలను మండల విద్యాశాఖ అధికారి అనిల్ గౌడ్, జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి బాల బాలికలు పరిచయం చేసుకొని ప్రారంభించి, వారు మాట్లాడుతూ జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించి క్రీడా పాఠశాలకు ఎంపిక కావాలని వారు తెలిపారు. బి. గోపాలం మాట్లాడుతూ ఈ మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు మండలంలోని వివిధ గ్రామాల నుండి 30 మంది బాలబాలికలు పాల్గొని, తొమ్మిది క్రీడాంశాలలో బాల బాలికలు మంచి క్రీడా పుణ్యతను ప్రదర్శించారని, ఈనెల 26న జిల్లాలో జరుగు జిల్లా స్థాయి క్రీడలకు పంపుతామని బి గోపాలం తెలిపారు .ఈ మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలో పీడీలు విష్ణువర్ధన్, రాజేశ్వరి ,పరజ్యోతి, రూప, ఈశ్వర్, పిఈటిలు అబ్రేష్, రమేష్, దామోదర్,, రాఘవేందర్, దీప, లక్ష్మీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.





# విద్య ద్వారానే సమసమాజ నిర్మాణం

దౌల్తాబాద్ జూన్ 18 తెలుగు వెలుగు

విద్య ద్వారానే సమసమాజ నిర్మాణం సాధ్యమవుతుందని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొరివి వినయ కళ పేర్కొన్నారు. గురుకులాల్లో అడ్మిషన్స్ పైన సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వనజ తో కలిసి మండల వ్యాప్తంగా పలు పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలువురు ప్రిన్సిపాల్స్ తో కలిసి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు తొలగిపోవడానికి విద్య ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని సామాజికంగా ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగించుకోవాలని కోరారు. జ్ఞానమే సమాజంలో మన స్థాయిని నిర్ణయిస్తుందని, జ్ఞానాన్ని అర్జించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న విద్య అవకాశాలను అందిపుచ్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కూడా దక్కుతాయని పేర్కొన్నారు. యువత అనేక వ్యసనాలకు బానిసలుగా మారి భవిష్యత్తును వృధా చేసుకుంటున్నారని , వాటన్నింటి నిర్మూలనకు విజయ్ సరైన ఔషధమని పేర్కొన్నారు. విద్య ద్వారా మంచి చెడుల విచక్షణ తెలుస్తుందని తద్వారా సమాజంలో జీవించడానికి అవసరమైన మౌలిక విషయాలను అవగాహన చేసుకోవడానికి వీలు కుదురుతుందని అన్నారు. సమాజంలో మార్పుకు నాంది పలికిన అంబేద్కర్,పూలే విద్య ద్వారా మాత్రమే ప్రపంచ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య మరియు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని, గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా స్థిరపడాలని సూచించారు. అనంతరం మండల ప్రభుత్వ కళాశాల, మోడల్ స్కూల్, కె జి బి వి లలో అడ్మిషన్ ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ హేమ లత, పుష్ప లత,డాక్టర్ జి ఆర్ రమాదేవి, డాక్టర్ సుహాసిని, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను అందజేసిన ఆర్జీ వన్ జీఎం

గోదావరిఖని జూన్ 18
(తెలుగు వెలుగు ప్రతినిధి)

బుధవారం ఆర్జి 1 జియం కార్యలయంలో మెడికల్ ఇన్ వాలిడేషన్ మరియు చనిపోయిన ఎన్సిడబ్ల్యుఎ ఉద్యోగుల డిపెండెంట్స్ ఇందులో (19 మంది పురుషులు 5 మహిళలు) మెత్తం 24 మందికి కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు ఆర్జి 1 జీయం డి.లలిత్ కుమార్ చేతుల మీదుగా అందించటం జరిగింది.ఈ సంధర్భాన్ని పురస్కరించుకొని జిఎం మాట్లాడుతూ సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాం ఐ ఆర్ ఎస్ చొరవతో త్వరితగతిన కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరిగుతుందని అన్నారు. మెడికల్ బోర్డ్ కు దరఖాస్తు చేసున్న వారు వెంటనే ఆన్ ఫిట్ అవటం ఆ వెంటనే వారి కుటుంబ సభ్యులలో డిపెండెంట్ కింద పోస్టింగ్ అందించటం త్వరితగతిన అవుతుందని అన్నారు.వీరికి ఆర్జి 1 ఏరియాలో పోస్టింగ్ ఇవ్వటం జరుగుతుందన్నారు.అతి తక్కువ సమయంలో వీరికి పోస్టింగ్ ఇవ్వటం జరిగిందని అన్నారు.ఉద్యోగములో చేరబోవు ఉద్యోగులు ఇప్పటి పరిస్థితులకు అనుకూలంగా పని నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని కంపెనీ పురోభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. సింగరేణి భవిష్యత్ యువ ఉద్యోగుల చేతులలో ఉందని అన్నారు.ప్రతి ఒక్కరు కూడా పనియే ప్రత్యేక్ష దైవంగా భావించి తమ విధులకు హాజరు కావాలని,అదే విధంగా ఇట్టి ఉద్యోగ అవకాశం కల్పించిన తల్లి, తండ్రులను గౌరవించాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీను,సిఎంఓఎఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్,జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు,డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు,సీనియర్ పిఒ హనుమంత రావు,ఫిరోజ్ ఖాన్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ స్కూల్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

కల్వకుర్తి జూన్ 18(తెలుగు వెలుగు న్యూస్)

ఈరోజు %ూణూఖ% విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వెల్దండ %వీజుూ% చంద్రుడు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా , మరోవైపు ప్రవేట్ స్కూల్ లకు అనుమతులు ఇస్తూ విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకుండా , బడిబాట కార్యక్రమం చేసి గవర్నమెంట్ స్కూల్ లలో చేరాలని ప్రచారం చేయడం దేనికి సంకేతం అని, విద్యాశాఖ అధికారులు ప్రభుత్వం స్పందించి ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రవేట్ స్కూల్ల పైన చర్యలు తీసుకోవాలని, ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు,సాయి చరణ్, భరత్ ,విశాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

## పాల్గొన్న మాజీ సర్పంచ్ కానుగు బాలరాజు గౌడ్

యాదగిరిగుట్ట రూరల్ జూన్ 19/తెలుగు వెలుగు న్యూస్

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన మొదటి దశ లబ్ధిదారులు భూమి పూజ కార్యక్రమం వంగపల్లి మాజీ సర్పంచ్, యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజు గౌడ్ హాజరై భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా జరిగిందని లబ్ధిదారులు ఇండ్ల భూమి పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని దశలవారీగా మరి ఇల్లు మంజూరు అవుతాయని అరుహైన ప్రతి ఒక్కరికి తప్పకుండా ఇండ్లు మంజూరు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి, మాజీ వార్డు సభ్యులు కారోబార్,



# సింగరేణి వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయి గుర్తింపు

**ప్రతిష్టాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక.**

**మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం.23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో ప్రదానం.**

**సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ హర్షం**

గోదావరిఖని జూన్ 18 (తెలుగు వెలుగు ప్రతినిధి)

సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది.

2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సిఎంఎ.బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు.సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి,నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యూనల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్ జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు.జూన్ 23వ తేదీన సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు.అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు.ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ ఎన్.బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు.ఇది సింగరేణి ఉద్యోగులు,అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు.ఛైర్మన్ గానే కాక,డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ఎన్.బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు.ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు.ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలుతీసుకున్నారుబొగ్గు,ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులు బాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడి గా కొంటుండేవారు,అయితే స్పేర్ పార్ట్స్ కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు.గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్ఎపి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా,అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి.బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు,సింగరేణి పొందే సేవలు, కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు,బోనస్ లు,ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్ఎపి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది.



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి

**- మెరుగైన వైద్యం అందించాలని ఎస్వీఎస్ డాక్టర్లను ఆదేశించిన మంత్రి వాకిటి**

మక్తల్, జూన్ 18 (తెలుగు వెలుగు ప్రతినిధి)

మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం వడ్వాట్ గ్రామానికి చెందిన లలిత భర్త అశోక్ బుధవారం మహబూబ్ నగర్ వెళ్ళి తిరిగి మక్తల్ కు వస్తుండగా మార్గమధ్యంలో బండ్రపల్లి దగ్గర లలిత రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపగా హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా విషయం తెలుసుకున్న మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి పరిస్థితిని చూసి ఆసుపత్రికి చెందిన డాక్టర్లతో గాయాల పాలైన లలితకు అత్యవసర సేవలు అందించాలని మెరుగైన వైద్యం చేయాలని డాక్టర్లను ఆదేశించడం జరిగింది.అనంతరం బాధితురాలి కుటుంబ సభ్యులతో మీరు అధైర్య పడవద్దని ధైర్యంగా ఉండమని మీకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటానని మంత్రి అన్నారు.



# అటవీ అధికారుల్లో మచ్చుకైనా కానరాని మానవత్వం

**బాధితులను అవమానిస్తూ సబ్ జైలు ముందు సెల్ఫీలు దిగిన ఎఫ్ఆర్ఓ, ఎఫ్ఎస్ఓ, బీటు అధికారులు**

**జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారుల పర్యవేక్షణ శూన్యం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (తెలుగు వెలుగు) జూన్ 18:

పక్క చిత్రంలో సెల్ఫీలు దిగుతూ కనిపిస్తున్నది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన అటవీ శాఖ అధికారులు. సెల్ఫీలు అనగానే అదేదో పర్యాటక ప్రదేశం అనుకుంటే మీరు పప్పులో కాలేసినట్లే. సెల్ఫీ దిగుతుంది సెలబ్రిటీలతో అనుకుంటే తప్పులో తల ముంచినట్లే. ఎందుకంటే వారు సెల్ఫీలు దిగుతున్నది భద్రాచలం కోర్టు ఆవరణ మరియు భద్రాచలం సబ్ జైలు ముందు. అలాగే అక్కడున్నది సెలబ్రిటీలు కూడా కాదు. తరతరాలుగా అడవిలో మమేకమై అభివృద్ధికి ఆమడ దూరంలో దట్టమైన అటవీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేసుకునే ఆదివాసీ పోడు రైతులు. పోడు వ్యవసాయమే జీవనాధారంగా బ్రతికే అడవి బిడ్డలను బలవంతంగా ఎత్తుకొచ్చి తప్పుడు కేసులు పెట్టి ఆపై జైలుకు పంపే క్రమంలో అటవీ అధికారుల క్రూరమైన చర్యలకు, మానవీయ విలువలకు తిలోదకాలిచ్చి, అమాయకులను సబ్ జైలు ముందు నిలబెట్టి అదేదో దేశాన్ని ఉద్ధరించే పని చేసినట్లు, దర్జాగా సెల్ఫీలు దిగుతున్నప్పటిదే ఈ దృశ్యం. జైలు ముందు ఏం జరుగుతుందో తెలియక, అధికారులు ఎందుకిలా చేస్తున్నారో అర్థంకాక బిత్తర చూపులు చూస్తూ నిలబడ్డ ఆదివాసి పోడు రైతు పేరు కాక సమ్మయ్య. అతని పక్కన దర్జాగా ఫోజు పెట్టి నిలబడ్డ వ్యక్తి చిన్న బండిరేవు ఫారెస్ట్ బీటు అధికారి వీరేందర్. నేను రాకముందే ఫోజులు పెడతారా అన్నట్టు తలపై టోపీ సర్దుకుంటూ కెమెరా ముందుకు వస్తున్నది మునకనపల్లి బీట్ అధికారి వెంకటేశ్వర్లు కాగా ఈ అమానవీయ సంఘటనను తన చరవాణిలో బందిస్తూ సెల్ఫీ తీస్తున్నది పర్ణశాల ఫారెస్ట్ సెక్షన్ అధికారి నందా. రెండో ఫోటోలో కనిపిస్తున్నది దుమ్ముగూడెం ఫారెస్ట్ రేంజ్ అధికారిని కమలమ్మ, చిన్న బండిరేవు ఫారెస్ట్ బీటు అధికారి వీరేందర్, మునకనపల్లి బీట్ అధికారి వెంకటేశ్వర్లు, పర్ణశాల ఫారెస్ట్ సెక్షన్ అధికారి నందా కాగా ఫోటోలు తీస్తున్నది చింతగుప్ప ఫారెస్ట్ బీట్ అధికారిని సుస్మిత. చేయని తప్పుకు జైలుకు వెళ్తున్న బాధ, భయం, అవమానం గుండెల్లో నింపుకున్న ఆదివాసీ పోడు రైతుల పరిస్థితిని ఏమాత్రం పట్టించుకోకుండా, మానవ హక్కులను, మానవత్వాన్ని తుంగలో తొక్కి, ఆదివాసి ప్రజలకుండే సహజ పోడు కొట్టుకుని జీవించే హక్కును కాలరాయడమే కాకుండా, వారి గౌరవ మర్యాదలను మంట గలుపుతూ వారిని అవమానించే విధంగా జైలు ముందే సెల్ఫీలు దిగుతున్న ఆటవిక అధికారులపై చర్యలు తీసుకునేదెప్పుడు. ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తే మానవత్వాన్ని పాతరేసినట్లే అవుతుంది. ఇప్పటికే తెలంగాణ మానవ హక్కుల కమీషన్ కు చేరిన ఫిర్యాదు గిరిజనులకు జరిగిన అవమానానికి తగిన గుణపాఠం చెబుతుందా? లేక ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల గౌరవాన్ని వారి మర్యాదలను, హక్కులను కాపాడాల్సిన ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్ ముందుగానే చర్యలు తీసుకుంటారా వేచి చూడాలి.



# మైసమ్మ గుడి పునర్నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే దంపతులు

గోదావరిఖని జూన్ 18 (తెలుగు వెలుగు ప్రతినిధి)

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్.రాజ్ ఠాకూర్ బుధవారం స్థానిక బసంత్‌నగర్ రైల్వే బ్రిడ్జిపై ఉన్న మైసమ్మ గుడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఈ ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.ప్రజల ఆధ్యాత్మిక నమ్మకాలకు అనుగుణంగా ఆలయం మరింత విస్తృతంగా, సమగ్రంగా నిర్మించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,వారి సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ కూడా పాల్గొని,భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు వేగం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి పోలీస్ స్టేషన్,సర్కిల్ ఆఫీస్ తనిఖీ





**ప్రో-యాక్టివ్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయాలి**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

గోదావరిఖని జూన్ 18 (తెలుగు వెలుగు ప్రతినిధి)

ప్రో-యాక్టివ్ పోలీసింగ్ ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు పుష్పగుచ్చలను అందజేసి స్వాగతం పలికారు.ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందితో పోలీస్ కమిషనర్ మాట్లాడారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు,వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు.అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడే వారి నేరచరిత్ర ఆధారంగా రౌడీషీట్, సస్పెక్ట్ షీట్లతో పాటు పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ప్రో-యాక్టివ్ పోలీసింగ్ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగక ముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు.రాత్రి వేళల్లో వాహనతనిఖీలు ముమ్మరం చేయాలని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,హాట్ స్పాట్లను గుర్తించి ఇతర ప్రభుత్వ శాఖల అధికారుల తో కలసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని సీపీసూచించారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని,సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పర్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని,ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. అలాగే పెద్దపల్లి సీఐ ఆఫీస్ తనిఖీలో భాగంగా అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను,పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు.నేర పరిశోధన దర్యాప్తులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని,నేరాలు నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.చివరగా పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.ఈ తనిఖీల్లో ఏసీపీ జి.కృష్ణ, పెద్దపల్లి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి ఎస్.ఐ లక్ష్మణ్ రావుతో పాటు,సిసి హరీష్,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రైవేటు స్కూల్ యాజమాన్యం ఏ డి (డి ఈ ఓ) కి వినతిపత్రం అందజేత**

యాదాద్రి కలెక్టరేట్జూన్ 19 /తెలుగు వెలుగు న్యూస్

యాదగిరిగుట్ట పట్టణ మరియు మండలంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యం యాదాద్రి భువనగిరి జిల్లా డి ఈ ఓ కార్యాలయం లో ఏ డి ప్రశాంత్ రెడ్డి ని కలిసి యాదగిరిగుట్ట పట్టణంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ అని బోర్డు పెట్టి విద్యార్థులను చేర్చుకుంటున్నారని,వారికి ఎలాంటి ప్రారంభ అనుమతి లేదని,దీనివలన విద్యార్థులు వారి విద్యా సంవత్సరంను కోల్పోవడం జరుగుతుందని, ఎలాంటి అనుమతి లేక నడుపుతున్న విద్యా సంస్థలు మీద కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ తల్లిదండ్రులు కూడా నూతనంగా స్థాపించబడిన విద్యాసంస్థలను అనుమతి ఉందా లేదా అని చూసి పిల్లలను చేర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాంరెడ్డి విజ్ఞాన్ హై స్కూల్ , జి.భాస్కర్ గౌడ్ శ్రీ విద్యానికేతన్ హై స్కూల్,ఎం.దుర్గాప్రసాద్ శ్రీ గౌతమ్ హై స్కూల్ ,ఎస్. ప్రభాకర్ రెడ్డి. విజ్ఞాన్ హై స్కూల్ వంగపల్లి ,జి. శ్రావణ్ కుమార్ ప్రగతి స్కూల్, ఉన్నారు.



# విలీన విద్య.. బాలిక విద్య

**దేవరకద్ర, జూన్ 18 (తెలుగు వెలుగు న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం పెద్ద రాజమూర్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా విలీన విద్య , బాలికా విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కవిత మరియు ఉపాధ్యాయుడు కే.శంకర్ మాట్లాడుతూ బాలికల చదువు భవితకు వెలుగు అని, నేటి సమాజంలో బాలికల చదువు చాలా ముఖ్యమన్నారు. చదువుకుంటే భవిష్యత్తు మారుతుందని, చదువుతోపాటు జ్ఞానం పెరుగుతుందన్నారు. చదువుకుంటే సమాజంలో, పాఠశాలలో, కుటుంబంలో గాని మరి ఎక్కడైనా గౌరవం,విలువ లభిస్తుందన్నారు. అందరు చదవాలి.. అందరూ ఎదగాలని తెలియజేశారు. అదేవిధంగా మానసికంగాను, శారీరకంగాను అంగవైకల్యం గల విద్యార్థులకు పాఠశాలలో కూడా చదువు నేర్పించడం జరుగుతుందన్నారు. అంటే చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్ ( సి డబ్ల్యూ ఎస్ ఎన్) గల విద్యార్థులకు కూడా పాఠశాలలో విద్య నేర్పిస్తామన్నారు. పాఠశాలలో విలీన విద్య , బాలికావిద్యా దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కే. శంకర్, కే.వెంకటేశ్వర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# గద్దెగూడెం లో విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగుల పంపిణీ..

**దేవరకద్ర, జూన్ 18(తెలుగు వెలుగు న్యూస్)**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోనే దేవరకద్ర మండలం గద్దె గూడెంలో బుధవారం గూంజ్ స్వచ్ఛంద సంస్థ తెలంగాణ ప్రెసిడెంట్ వరదాసు సహకారంతో ప్రభుత్వ పాఠశాల లో ఉప్పుగంటి దేవేందర్ సమక్షంలో నోట్ బుక్స్,బ్యాగ్ లను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో గూంజ్ సంస్థ జిల్లా అధ్యక్షుడు దేవేందర్,మరియు శ్రవణ్,రాజు,శివ,అరుణ్ తదితర గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షున్ని సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు

**వలిగొండ జూన్ 18 తెలుగు వెలుగు ప్రతినిధి**

విదేశీ పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డిని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్,అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, దేశపాక కృష్ణస్వామి, బొడిగెసుదర్శన్,దంతూరి లక్ష్మయ్య, పి.రాజయ్య, గొలనుకొండ బాలరాజు,దంతూరి గోపి, సౌటా వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.




# గోసంరక్షణ విషయంలో సీఎం నిర్ణయానికి స్వాగతం

- విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్రం - ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి - కాగితాలకే పరిమితం కాకుండా ఆచరణ లో చూపించాలి.. - గోసంరక్షణకు విరివిగా నిధులు కేటాయించాలి - నాగపూర్ లో గల దేవులపార్ గోవిజ్ఞాన కేంద్రాన్ని అధికారుల బృందం సందర్శించాలి - విశ్వహిందూ పరిషత్ డిమాండ్ మేరకు వేములవాడ గోశాలకు 100 ఎకరాలు కేటాయించడం శుభ పరిణామం - ప్రఖ్యాతిగాంచిన ప్రతి దేవాలయానికి గోశాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి - బక్రీద్ ముందు మాత్రమే హడావిడి కాకుండా ప్రతినిత్యం గోరక్ష చట్టాలు కఠినంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి

**నారాయణపేట, జూన్ 18**

**(తెలుగు వెలుగు ప్రతినిధి)**

భారతీయ సంస్కృతిలో గోవులకు ఉన్న ప్రాధాన్యం గుర్తిస్తూ.. హిందువుల మనోభావాలను గౌరవిస్తూ..గో సంరక్షణ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని విశ్వహిందూ పరిషత్ స్వాగతిస్తోంది. గో సంపతి కాపాడేందుకు, గో సంరక్షణకు ఎంత ఖర్చైనా వెనకాడేది లేదని సీఎం పేర్కొనడంతో హర్షం వ్యక్తం చేశారు విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, గోరక్ష విభాగం ప్రాంత ప్రముఖ్ ఇసంపల్లి వెంకన్న, సహ ప్రముఖ్ రమేష్ లుహర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. గో సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ.. అందుకు తగ్గ విధివిధానాలను రూపొందించేందుకు ముగ్గురు ఉన్నతాధికారులతో కూడిన కమిటీని నియమించడం గొప్ప విషయం అన్నారు. అయితే ఇది మాటలకే పరిమితం కాకుండా ఆచరణ రూపం దాల్చాలని సూచించారు. గో సంరక్షణ కోసం పరితపిస్తున్న గో ప్రేమికులతో రాష్ట్ర ప్రభుత్వం అనుసంధానం కావాలన్నారు. ప్రస్తుతం మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న గోసంరక్షణ ప్రక్రియను అధ్యయనం చేయాలని సూచించారు. ముఖ్యంగా మహారాష్ట్రలోని నాగపూర్ లో గల దేవులపారులోని గో విజ్ఞాన కేంద్రం సందర్శించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రఖ్యాతిగాంచిన వేములవాడ రాజన్న గోశాలకు వంద ఎకరాలు కేటాయించాలని ఇటీవల విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసిందని.. ఆ డిమాండ్ ఆధారంగా ముఖ్యమంత్రి 100 ఎకరాలు తగ్గకుండా వేములవాడ గోశాలకు స్థలం కేటాయించడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. అదేవిధంగా కేవలం బక్రీద్ సందర్భంగా మాత్రమే కాకుండా ప్రతినిత్యం గోరక్ష చట్టాలు అమలు చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదే విషయంలో ఇటీవల తాము రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ గారిని కలిసి గోరక్ష చట్టాలు కఠినంగా అమలు చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. వేములవాడ, యాదగిరిగుట్ట, ఎనికేపల్లి, అగ్రికల్చర్ యూనివర్సిటీ లో ప్రత్యేకంగా నాలుగు అత్యాధునిక టెక్నాలజీ ఆధారంగా ఏర్పాటు చేసే గోషాలలకు విరివిగా నిధులు కేటాయించాలని సూచించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి దేవాలయాల భూముల్లో గోశాలలో ఏర్పాటు చేసేందుకు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి మండల, తాలూకా, జిల్లా స్థాయిలలో పేరు మోసిన దేవాలయాలు ఉన్నాయని.. వాటికి అనుసంధానంగా గోశాలలను నిర్మించాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గో ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహిస్తే.. కుటీర పరిశ్రమ, గ్రామీణ రైతాంగం ఆర్థికంగా నిలబడతారని సూచించారు. వ్యవసాయానికి, గ్రామీణ భారతానికి గోవు వెన్నెముకని.. అదేవిధంగా హిందువుల ఆరాధ్య దైవం అని



అన్నారు. గోవును కాపాడడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలి

**కల్వకుర్తి జూన్ 18**

**(తెలుగు వెలుగు న్యూస్)**

తలకొండపల్లి మండలం గట్టు ఇప్పలపల్లి గ్రామమువిద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండ చర్యలు తీసుకోవాలని కోరిన బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు , గట్టుఇప్పల పల్లి గ్రామ విద్యుత్ ఉప కేంద్రం పరిదిలోని గ్రామాలకు ముఖ్యంగా గట్టుఇప్పల పల్లి గ్రామానికి చిన్న వాన పడిన, గాలి వచ్చిన వెంటనే విద్యుత్ ను తీసి వేస్తున్నారని దానివలన గ్రామం లో రాత్రి సమయంలో దోమలు విష జంతువుల బెడద ఎక్కువైందని తరచూ విద్యుత్ సరఫరా అంతరాయం వలన గృహ అవసరాలకు ఇబ్బందిగా మారిందని త్వరగా దీనిపై చర్య తీసుకోవాలని కోరారు, అలాగే విద్యుత్ స్థంబాలు వైర్ల మీద చెట్లు అల్లుకుపోవడం వలన సమస్య ఎక్కువైందని త్వరగా చెట్ల కొమ్మలను తొలగించాలని, అలాగే గట్టుఇప్పల పల్లి గ్రామానికి మరియు వ్యవసాయానికి ఒకటే లైన్ ఉండడం వల్ల ఎక్కడ ఇబ్బంది కలిగిన గ్రామానికి, వ్యవసాయానికి విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు, అలాకాకుండా గ్రామానికి, వ్యవసాయానికి వేరు వేరు లైన్ వేయాలని, అలాగే అవసరం ఉన్న చోట స్వీచ్ఛ్ లను అమర్చాలని కోరారు, అలాగే గతంలో బీ ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు అప్పటి శాసన సభ్యులు జైపాల్ యాదవ్ గారు ద్వారా గట్టుఇప్పల పల్లి గ్రామానికి ప్రత్యామ్నాయ మార్గం (ఆల్టర్నేటివ్) మార్గంగా తలకొండపల్లి మండల కేంద్రము నుండి గట్టుఇప్పల పల్లి గ్రామ విద్యుత్ ఉప కేంద్రం వరకు దాదాపు 1 కోటి రూపాయల మీద మంజూరు చేయించారు, ఆ యొక్క టెండర్ పనులు మొదలు పెట్టి దాదాపు రెండు సంవత్సరములు అయినా ఇప్పటి వరకు పనులు అసంపూర్తిగా ఉంచారు కావునా అధికారులు దీనిపై స్పందించి త్వరితగతిన పనులు పూర్తి చేసేట్టు చర్యలు తీసుకోవాలని, ఒకవేళ



అధికారులు దీనిపై స్పందిచకపోతే తలకొండపల్లి మండల లోని విద్యుత్%ూజు% ఆఫీసు ముందు పరిసర గ్రామాల ప్రజలతో కలిసి ధర్నా చేస్తామని నాయకులు తెలియజేసారు, ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, గట్టుఇప్పల పల్లి గ్రామ మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కోల శిరీష కృష్ణయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ అద్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శరత్ చంద్ర శర్మ, అశోక్ గౌడ్, బోల్లి కృష్ణయ్య, ఏదుల శరత్ చంద్ర, మ్యాక శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ దేశమోని , బీ జేపి నాయకులు విజయ్ అలాగే రైతులు, గ్రామస్థులు పాల్గోనడం జరిగింది

# వాసాలమర్రి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాం

**తుర్కపల్లి జూన్ 18**

**తెలుగు వెలుగు న్యూస్**

వాసాల మర్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వస్తున్న సందర్భంగా సభ స్థలాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... గతంలో మాజీ సీఎం పాసాలమర్రిని దత్తత తీసుకొని బంగారు వాసాలమర్రి చేస్తానని చెప్పి అన్ని ఇండ్లను కూలగొట్టి 450 ఇండ్లు మంజూరు చేసి పత్రాలకే పరిమితమైందని ,ఒక్క ఇల్లు కూడా ఇచ్చిన పాపాన పోలేదని మండిపడ్డారు. గ్రామంలో ఇల్లు కూలిపోయిన వారికి అందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామని తెలిపారు. సుమారు 250 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను నేడు మంత్రి చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వం మాటలకు పరిమితమైందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక పోతున్నారని అన్నారు. తిర్మలపూర్ లో నిర్వహించిన ముఖ్యమంత్రి సభ విజయవంతం కావడంతో 1500 కోట్లతో శంకుస్థాపనలు చేసిన అభివృద్ధిని అడ్డుకుంటు న్నారని ఆడలేక మద్దెల బాగాలేదన్నట్లుగా ఉందని అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి కోసం పత్రాలకే పరిమితమైనారని, ప్రతిపక్ష నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, 10 ఏండ్లు ఎందుకు అభివృద్ధి చేయలేదని ఇప్పుడు చేస్తున్న అభివృద్ధిని ఎందుకు జీర్ణించుకోలేక పోతున్నారని అన్నారు.సీఎం ఒక్కొక్కటి పనులు చేసుకుంటూ వస్తున్నారన్నారు. ఆదాయం గల రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కి దక్కుతుందని అన్నారు. వాసాలమర్రి గ్రామంలో అందరికీ ఇండ్లు, డ్రైనేజీ, సిసి రోడ్లు అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల కు నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తప్పులు తెలుసుకొని మా ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని నేడు



వస్తున్న మంత్రికి అధిక సంఖ్యలో గ్రామస్తులు స్వాగతం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు, ఆర్డిఓ కృష్ణారెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, జిల్లా నాయకులు ఎలగల రాజయ్య, భాస్కర్ నాయక్, దేవరుప్పల ఐలయ్య, రాజారాం నాయక్, పనిగట్ల సుదర్శన్ ,డొంకని వెంకటేష్, రామగోని వెంకటేష్ గౌడ్, పల్లపు రమేష్ ,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామ గ్రామాన జులై 7న ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించండి

**జూన్ 18 డోర్నకల్**

**తెలుగు వెలుగు ప్రతినిధి):**

MRPS,MSP మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ కోళ్ల శివ మాదిగ మహబూబాబాద్ జిల్లా కో ఇన్చార్జి బుక్కపురం మహేష్ మాదిగ మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు MRPS,MSP అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణం కోసం మహబూబాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం స్థానిక మాదిగవాడా లో మహబూబాబాద్ జిల్లా MRPS అధ్యక్షులు శాగంటి రమేష్ మాదిగ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా MRPS.MSP అనుబంధ సంఘాల మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ కోళ్ల శివ మాదిగ జిల్లా కో ఇన్చార్జి బుక్కపురం మహేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన జులై 7న గ్రామ కమిటీలు MRPS గద్దెలు నిర్మించి అంగరంగ వైభవంగా MRPS ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని తెలియ జేశారు. మహబూబాబాద్ జిల్లా అంతటా MRPS నూతన దిమ్మల నిర్మాణం చేసుకో వాలని పిలుపునివడం జరిగింది. ఈ కార్యక్రమంలో MSP జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య మాదిగ అట్టురీ. రమేష్ మాదిగ అట్టురీ మధు మాదిగ కొర్ని గణేష్ మాదిగ ఆలేటి రవి మాదిగ తగరం సురేష్ మాదిగ తగరం లక్ష్మణ్ మాదిగ అట్టూరు



నాగరాజు మాదిగ ఆలేటి సాగర్ మాదిగ కాటమ్మ వెంకటమ్మ సుక్కమ్మ కవిత కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## వన్డేల్లో కొత్త కెప్టెన్‌ను బీసీసీఐ నియమించే అవకాశం

రోహిత్ శర్మ ఇటీవల టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. అంతకుముందు2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీం ఇండియా ఓటమి తర్వాత రోహిత్ టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడం ప్రతికూల ప్రభావం చూపనుంది. తాజాగా వన్డే క్రికెట్ నుంచి కూడా రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ వన్డే ఫార్మాట్లో రోహిత్ శర్మ కొనసాగినా కెప్టెన్సీ మార్పు జరిగే అవకాశం ఉందని ప్రచారం జోరందుకుంది. భారత క్రికెట్ నియంత్రణ బోర్డురోహిత్ శర్మను వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించి, యువ ఆటగాళ్లకు బాధ్యత అప్పగించే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ రోహిత్ శర్మ ఈ 50 ఓవర్ల ఫార్మాట్ నుంచి రిటైర్ అయితే, వన్డేల్లో భారత జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారో చూడాలి. భారత వన్డే జట్టు కెప్టెన్‌గా రోహిత్ శర్మ కొనసాగుతున్నాడు. ఇటీవల టెస్టులకు వీడ్కోలు పలికాడు. ఒకవేళ వన్డేల నుంచి రోహిత్ శర్మ రిటైర్ అయితే, పరిస్థితి ఏంటని పెద్ద ప్రశ్న తలెత్తవచ్చు. ఇటీవల శుభ్‌మాన్ గిల్‌ను భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. గిల్ పేరుతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా, రిషబ్ పంత్ పేర్లు వినిపించగా.. చివరికి హెడ్ కోచ్ గౌతం గంభీర్, సెలెక్టర్లు గిల్ వైపు మొగ్గుచూపారు. రోహిత్ శర్మ తర్వాత, వన్డేల్లో భారత జట్టు కెప్టెన్ రేసులో ఐదుగురు ఆటగాళ్ల పేర్లు పరిశీలించే అవకాశం ఉంది. వారు గిల్, హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్. అయతే రాహుల్ కు పగ్గాలు ఇచ్చే అవకాశం తక్కువే. పాండ్యా తరచు గాయాలపాలవుతుంటాడు. గిల్, అయ్యర్, పంత్ మధ్య వన్డే కెప్టెన్సీ కోసం పోటీ ఎదురవుతుంది. టెస్టులకు ఎలాగూ కెప్టెన్ చేశారు కనుక శుభ్‌మన్ గిల్ వన్డేల్లోనూ సారథ్య బాధ్యతలు అందుకునే అవకాశాలు అధికంగా ఉన్నాయి. రిషబ్ పంత్, అయ్యర్‌ల నుంచి గిల్‌కు పోటీ ఎదురవ్వొచ్చు. ఒక్కో ఫార్మాట్ కు ఒక్కో కెప్టెన్ బదులుగా రోహిత్ ఉన్న సమయంలోనే కెప్టెన్సీ పగ్గాలు మరో ప్లేయర్‌కు దక్కడాన్ని కొట్టిపారేయలేం. వన్డేల్లో కెప్టెన్‌గా రేసులో అయ్యర్ పేరు కచ్చితంగా ఉంటుంది. ఐపీఎల్ గత 4 ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్‌గా తానేంటో నిరూపించుకున్నాడు. బ్యాటర్‌గానూ సత్తా చాటుతున్నాడు. దేశవాలీలోనూ మ్యాచ్‌లాడి మరింత రాటుదేలాడు. గిల్, అయ్యర్‌లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తారో నని క్రికెట్ ప్రేమికులు అప్పుడే డిస్కషన్ మొదలుపెట్టారు. భారత జట్టుకు ప్రస్తుతం 3 ఫార్మాట్లలో ముగ్గురు వేర్వేరు కెప్టెన్లు ఉన్నారు. వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్టుల్లో కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టాడు. సూర్యకుమార్ యాదవ్ టీ20ల్లో భారత జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. రోహిత్ శర్మ వచ్చే వన్డే వరల్డ్ కప్ వరకు ఆడతాడని అతడి సన్నిహితులు చెబుతున్నారు. కానీ కెప్టెన్‌గా హిట్ మ్యాన్‌నే కొనసాగిస్తారని ఎవరూ గ్యారంటీ ఇవ్వలేరు.



## కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడు

### గిల్‌పై జోస్ బట్లర్ ప్రశంసల జల్లు





టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల నైపుణ్యాలు ఒక్కటైతే శుభ్‌మన్ గిల్ అని కొనియాడాడు. కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడని అభిప్రాయపడ్డాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. అయితే కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో మాట్లాడిన బట్లర్.. శుభ్‌మన్ గిల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. మాట్లాడేటప్పుడు అతను చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు. కానీ మైదానంలో దూకుడుగా ఉంటాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మన్ గిల్ అనేది నా అభిప్రాయం. అతను ఈ ఇద్దరి దిగ్గజాల నుంచి ఎంతో నేర్చుకున్నాడు. కానీ చాలా వరకు తన ఆటపై సొంత ముద్ర వేసుకున్నాడు.టెస్ట్ క్రికెట్‌లో సారథ్యం వహించడం అంటే దేశంలో మూడో లేదా నాలుగో వ్యక్తికి దక్కే అత్యంత ప్రభావవంతమైన హోదా లాంటిది. శుభ్‌మన్ గిల్ క్రీజులో ఉన్నప్పుడు బ్యాటర్‌గా ఉండాలని కోరుకుంటాడు. ఆ తర్వాతే అతను తన కెప్టెన్సీపై ఫోకస్ పెడుతాడు. బ్యాటింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడి తీసుకోడు. రెండు పాత్రలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తాడు.ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చూసి అవాక్కయ్యాను. వయసులో నా కంటే అతను 20 ఏళ్లు చిన్నవాడు. కానీ అతను తన బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేశాడు. 35 బంతుల్లో సెంచరీ చేశాడు.'అని ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో స్టువర్ట్ బ్రాడ్ చెప్పుకొచ్చాడు.


## కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడు

### గిల్‌పై జోస్ బట్లర్ ప్రశంసల జల్లు

టీమిండియా నయా టెస్ట్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జోస్ బట్లర్ ప్రశంసల జల్లు కురిపించాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల నైపుణ్యాలు ఒక్కటైతే శుభ్‌మన్ గిల్ అని కొనియాడాడు. కోహ్లీ, రోహిత్ లేని లోటును గిల్ భర్తీ చేయగలడని అభిప్రాయపడ్డాడు. భారత్, ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్ట్‌ల సిరీస్ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. అయితే కోహ్లీ, రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ సారథ్యంలో టీమిండియా ఈ సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో మాట్లాడిన బట్లర్.. శుభ్‌మన్ గిల్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'శుభ్‌మన్ గిల్ అద్భుతమైన ఆటగాడు. మాట్లాడేటప్పుడు అతను చాలా ప్రశాంతంగా కనిపిస్తాడు. కానీ మైదానంలో దూకుడుగా ఉంటాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ కలిస్తే శుభ్‌మన్ గిల్ అనేది నా అభిప్రాయం. అతను ఈ ఇద్దరి దిగ్గజాల నుంచి ఎంతో నేర్చుకున్నాడు. కానీ చాలా వరకు తన ఆటపై సొంత ముద్ర వేసుకున్నాడు.టెస్ట్ క్రికెట్‌లో సారథ్యం వహించడం అంటే దేశంలో మూడో లేదా నాలుగో వ్యక్తికి దక్కే అత్యంత ప్రభావవంతమైన హోదా లాంటిది. శుభ్‌మన్ గిల్ క్రీజులో ఉన్నప్పుడు బ్యాటర్‌గా ఉండాలని కోరుకుంటాడు. ఆ తర్వాతే అతను తన కెప్టెన్సీపై ఫోకస్ పెడుతాడు. బ్యాటింగ్ సమయంలో ఎలాంటి ఒత్తిడి తీసుకోడు. రెండు పాత్రలకు న్యాయం చేయాలని ప్రయత్నిస్తాడు.ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ చూసి అవాక్కయ్యాను. వయసులో నా కంటే అతను 20 ఏళ్లు చిన్నవాడు. కానీ అతను తన బ్యాటింగ్‌తో యావత్ క్రికెట్ ప్రపంచాన్ని సంభ్రమాశ్చర్యానికి గురి చేశాడు. 35 బంతుల్లో సెంచరీ చేశాడు.'అని ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో స్టువర్ట్ బ్రాడ్ చెప్పుకొచ్చాడు.





## టెస్టు కెప్టెన్సీని నేనే వద్దనుకున్నా

### స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా

టీమ్‌ఇండియా స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ టెస్టులకు గుడ్ బై చెప్పడంతో జట్టుకు స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రానే కెప్టెన్ అవుతాడని అందరూ భావించారు. అప్పటికే రోహిత్?కు డిప్యూటీగా ఉన్న బుమ్రాకు సెలక్టర్లు కెప్టెన్?గా ప్రమోషన్ ఇవ్వడం పక్కా అనుకున్నారు. కానీ, యంగ్ బ్యాటర్ శుభ్?మన్ గిల్? వైపు మొగ్గు చూపిన సెలక్షన్ కమిటీ అతడికి జట్టు పగ్గాలు అప్పగించింది. దీంతో సీనియర్ బుమ్రాను కాకుండా గిల్?కు నాయకత్వ బాధ్యతలు ఇవ్వడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. దీనిపై బుమ్రా తాజాగా స్పందించాడు. టెస్టు కెప్టెన్సీని తానే వద్దనుకున్నట్లు బుమ్రా తెలిపాడు. ఈ విషయాన్ని బీసీసీఐకు ఐపీఎల్ సమయంలోనే చెప్పినట్లు పేర్కొన్నాడు. రీసెంట్?గా మాజీ ప్లేయర్ దినేశ్ కార్తీక్‌తో ఓ టీవీ కార్యక్రమంలో బుమ్రా మాట్లాడాడు. ఈ సందర్భంగా తాను టెస్టు కెప్టెన్సీని తిరస్కరించడానికి కారణాలు చెప్పాడు. వర్క్? లోడ్ కారణంగానే కెప్టెన్సీ వద్దనుకున్నానని చెప్పాడు. నాయకత్వం కన్నా బౌలింగ్‌కే ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నట్లు వివరించాడు.'నా నిర్ణయం వెనుక పెద్ద పెద్ద కథలు లేవు. కాంట్రవర్సీలు కూడా లేవు. ఐపీఎల్ సమయంలో రోహిత్, విరాట్ రిటైర్ కాకముందే నేను బీసీసీఐతో మాట్లాడాను. ఇంగ్లాండ్‌తో 5మ్యాచ్‌ల సిరీస్‌లో నా వర్క్?లోడ్ గురించి చర్చించా. నా వెన్ను పరిస్థితి గురించి సంబంధిత వ్యక్తులతోనూ మాట్లాడాను. సర్జన్‌ను కూడా సంప్రదించాను. వర్క్?లోడ్? విషయంలో ఎంత తెలివిగా ఉండాలో వాళ్లెప్పుడూ చెబుతుంటారు. వాళ్లతో చర్చించిన అనంతరం కొంచెం తెలివిగా ఉండాలని నిర్ణయించుకున్నా. ఆ తర్వాత బీసీసీఐతో మాట్లాడా. కెప్టెన్సీ రేస్?లో నన్ను పరిగణనలోకి తీసుకోవద్దని చెప్పేశా"బీసీసీఐ నాకు కెప్టెన్సీని బాధ్యతలు ఇవ్వాలని భావించింది. కానీ నేనే వద్దన్నాను. ఎందుకంటే, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడు మ్యాచ్‌లకు ఒకరు, రెండు మ్యాచ్‌లకు ఇంకొకరు కెప్టెన్‌గా ఉండడం కరెక్ట్? కాదు. నేను జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యమిస్తా. కెప్టెన్‌గానే కాదు. ఆటగాడిగా కూడా జట్టుకు ఎంతో చేయగలను. కెప్టెన్సీ ఒక హోదా. కెప్టెన్సీ గొప్ప గౌరవం. బాగా కష్టపడడం వల్లే నాకు ఆ అవకాశం వచ్చింది. నేను ప్లేయర్?గా జట్టుకు ఎక్కువ సేవ చేయాలనుకుంటున్నా. అది బీసీసీఐ కూడా చెప్పా' అని బుమ్రా వివరించాడు.టెస్టుల్లో బుమ్రా ఇప్పటికి మూడు మ్యాచ్?ల్లో జట్టను నడిపించాడు. 2022లో ఇంగ్లాండ్?పై మ్యాచ్?లో తొలిసారి కెప్టెన్సీ వహించాడు. మూడు మ్యాచ్?ల్లో 1 టెస్టులో టీమ్‌ఇండియా నెగ్గింది. మరో రెండింట్లో ఓడింది.




# జూలై 25కు కింగ్‌డమ్ లాక్ అయ్యిందా?

విజయ్ దేవరకొండ కెరీర్‌లో తెరకెక్కుతున్న అత్యంత కీలకమైన చిత్రం 'కింగ్‌డమ్'. తాజా సమాచారం ప్రకారం, 'కింగ్‌డమ్' సినిమా జూలై 25న, శుక్రవారం విడుదల కానుందని ఓ వార్త వైరల్ అవుతుంది. అధికారికంగా ఈ విషయంపై మేకర్స్ ప్రకటించనప్పటికీ, ఆ డేట్‌కే సినిమాను ప్లాన్ చేశారని ప్రచారం సాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీగా అంచనాలు ఉన్నాయి. గతంలో లైగర్, ఫ్యామిలీ స్టార్ వంటి ఫ్లాప్స్ కారణంగా.. విజయ్ మార్కెట్ మీద చాలా ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో 'కింగ్‌డమ్' ద్వారా తన కెరీర్‌ను మళ్లీ పైకి తీసుకెళ్లాలన్న నమ్మకంతో విజయ్ అడుగులు వేస్తున్నాడు. ఇక ఈ చిత్రానికి జెర్సీ వంటి హిట్‌ను అందించిన గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నారు. విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే ఇది అత్యధిక బ్జడెట్ కలిగిన పాన్ ఇండియా చిత్రం. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేయగా. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, విజయ్ లుక్ అన్నీ కలిసి సినిమాపై పాజిటివ్ బజ్ తెచ్చాయి. అయితే, టీజర్ తర్వాత ఎలాంటి ప్రమోషనల్ మెటీరియల్ విడుదల కాలేదు. పాటలు, ట్రైలర్ లేదా మీడియా ఈవెంట్లపై ఎటువంటి అప్‌డేట్లు లేకపోవడం కొన్ని అనుమానాలు మొదలయ్యాయి. సాధారణంగా ఇలాంటి భారీ చిత్రాలు విడుదలకు రెండు నెలల ముందే సాంగ్స్, ఈవెంట్లు మొదలవుతాయి. కానీ 'కింగ్‌డమ్' మేకర్స్ ఇప్పటికీ ప్రమోషనల్ కార్యక్రమాలపై మౌనమే పాటిస్తున్నారు. ఫ్యాన్స్ మాత్రం చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన కోసం ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తన కెరీర్‌ను మళ్లీ నిలబెట్టుకోవాలనుకునే విజయ్ దేవరకొండకు ఈ సినిమా ఎంతో ముఖ్యం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# చిరును డ్రిల్ మాస్టర్ చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా ఓ సినిమా రూపొందుతున్నది. సంక్రాంతికి వస్తున్నాం మూవీ తర్వాత అనిల్ రావిపూడి కాంబోలో వస్తున్నా ఈ సినిమాపై ఇప్పటి నుండే భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాను భారీ చిత్రాల నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి,సుష్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు సరసన నయనతార హీరోయిన్ గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముస్సోరీలో జరుగుతోంది. చిరంజీవి, కేథరీన్ మరియు నయనతార కాంబినేషన్‌లో ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నాడు దర్శకుడు అనిల్ రావిపూడి. అయితే ఈ సినిమాలో మెగాస్టార్ చిరు స్కూల్ లో పిల్లలకు ఆటలు నేర్పించే డ్రిల్ మాస్టర్ పాత్రలో కనిపించబోతున్నాడు. బాలయ్యను కేర్ టేకర్ గా వెంకీ ని కాప్ రోల్ లో చూపించి మెప్పించిన ఈ యంగ్ డైరెక్టర్ ఇప్పుడు చిరును డ్రిల్ మాస్టర్ గా చూపిస్తున్నారు. ఈ సినిమాతో వింటేజ్ చిరు మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడని మెగా ఫ్యాన్స్ భావిస్తున్నారు. మాస్ మ్యూజిక్ స్పెషలిస్ట్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న చిరు అనిల్ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తామని ఇదివరకే ప్రకటించారు మేకర్స్. అందుకు అనుగుణంగానే షూట్ ను చక చక ఫినిష్ చేస్తున్నారు. భారీ అంచనాల మధ్య వస్తున్న చిరు ? అనిల్ కాంబో ఎంతటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.



# ది రాజాసాబ్ ..ఓ ఎమోషనల్ స్టోరీ

చిత్రకథపై దర్శకుడు మారుతి ం ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'ది రాజాసాబ్' బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఫిల్మ్‌గా సిద్ధమవుతోంది. ఈ సినిమా కథను ఉద్దేశించి దర్శకుడు మారుతి జాతీయ మీడియాతో మాట్లాడారు. ఇదొక ఎమోషనల్ స్టోరీ అని చెప్పారు. ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారన్నారు. ఇలాంటి కాన్సెప్ట్ ఇండియన్ స్క్రీన్స్‌పై ఇప్పటివరకూ రాలేదన్నారు. 'ఇదొక ఎమోషనల్ ఫిల్మ్. ఎన్నో భావోద్వేగాలు ఇందులో ఉంటాయి. తాతయ్య, నానమ్మ, మనవడి కథను ఇందులో చూపించనున్నాం. స్క్రీన్‌పై చూసిన తర్వాత ప్రేక్షకులు తప్పకుండా కనెక్ట్ అవుతారు' అని మారుతి తెలిపారు.'హవేలి రాజ్‌మహల్' సెట్, వీఎఫ్ఎక్స్ వర్క్‌ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. 'ప్రభాస్ చిత్రాలకు ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, కథకు అనుగుణంగా భారీ సెట్స్ ఏర్పాటుచేశాం. వీఎఫ్ఎక్స్ విషయానికి వస్తే.. ప్రభాస్ సినిమాపై ప్రేక్షకుల్లో ఒక అంచనా ఉంటుంది. దానికి తగ్గట్టుగా వీఎఫ్ఎక్స్ వర్క్‌పై దృష్టిపెట్టాను. అద్భుతంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. నిర్మాణ సంస్థ కూడా బడ్జెట్ విషయంలో ఎక్కడా వెనుకాడలేదు. ప్రేక్షకులను మేము మోసం చేయాలనుకోవడం లేదు. వాస్తవికతకు వీఎఫ్ఎక్స్‌ను జోడించాలనేదే మా ఉద్దేశం. పూర్తిస్థాయిలో ఒక అబద్ధపు ప్రపంచాన్ని సృష్టించడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు' అని ఆయన చెప్పారు. సినిమా కోసం ప్రభాస్ ఎంతో శ్రమించారన్నారు. ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించేందుకు ఆయన అన్నివిధాలుగా కష్టపడుతుంటారని వివరించారు.డిసెంబర్ 5న పాన్‌ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలు. సంజయ్‌దత్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా టీజర్ విడుదలైంది. ప్రభాస్ వింటేజ్ లుక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సుమారు 3 గంటల నిడివితో ఇది విడుదల కానుందని టీజర్ రిలీజ్ ఈవెంట్‌లో మారుతి తెలిపారు. 'రాజాసాబ్' కోసం నిర్మించిన హవేలి రాజ్‌మహల్ సెట్‌ను టీమ్ ఇప్పటికే మీడియాకు చూపించింది. దాదాపు రూ.7 కోట్లకు పైగా ఖర్చుతో ప్రొడక్షన్ డిజైనర్ రాజీవన్ నిర్మించిన ఆ సెట్ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి.

# కియారా కోసం యష్ త్యాగం



కేజీఎఫ్' సిరీస్ ద్వారా దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న కన్నడ స్టార్ యష్.. తన కొత్త ప్రాజెక్ట్ 'టాక్సిక్' కోసం మరింత ఆసక్తికరంగా ప్రిపేర్ అవుతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తుండగా, ఇప్పటికే యష్ బర్త్‌డే స్పెషల్‌గా విడుదలైన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ లభించింది.ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ కియారా అద్వానీ కూడా నటిస్తున్నారు. అయితే చిత్ర షూటింగ్ మొదలైన కొద్దికాలానికే కియారా గర్భవతిగా మారిన విషయం తెలిసిందే.అయితే గర్భవతిగా ఉన్న కియారాకు షూటింగ్ షెడ్యూల్ సులభంగా ఉండాలనే ఉద్దేశంతో, యష్ తన భాగమైన కొన్ని ముఖ్యమైన సన్నివేశాల షూటింగ్‌ను, బెంగళూరులో కాకుండా, ముంబైకి మార్చాలని నిర్ణయించారట. దీంతో ఆమెకు ప్రయాణ బాధ్యత తగ్గింది. ముంబైలోనే యష్, కియారాల మధ్య సన్నివేశాలను, త్వరగా షూట్ చేసి పూర్తి చేశారట. ఈ విషయం బయటకు వచ్చాక, యష్ సెన్సిటివిటీ, సహనభావం చూసిన ప్రేక్షకులు, అభిమానులు ఆయన పై ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక నటీమణి ఆరోగ్యాన్ని పరిగణనలోకి తీసుకుని, షూటింగ్ లొకేషన్ మార్చడం నిజంగా అరుదైన విషయం అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక ఈ భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్ కన్నడతో పాటు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో కూడా విడుదల కానుంది.






Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690